

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శనివారం 27-08-2022 సంపుటి : 04 సంచిక : 10 పేజీలు : 4 వెల : రూ


# పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే ఆర్థిక పురోగతి..



విశాఖపట్టణం: పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక పురోగతి నాణేనికి రెండువైపులని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం విశాఖపట్నం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో 'పార్లే ఫర్ ది ఓషన్స్' సంస్థతో ఎంఓయూ సందర్భంగా.. ఆయన ప్రసంగించారు. ఈ వేదిక నుంచే ఏపీలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై బ్యాన్ ప్రకటించారాయన. శుక్రవారం ఉదయం కోస్టల్ బ్యాటరీ నుంచి భీమిలి వరకూ.. ప్లాస్టిక్ వ్యర్థాలను క్లీన్ చేశారు వలంటీర్లు. ఈ సందర్భాన్ని ప్రస్తావిస్తూ.. ఇవాళ విశాఖలో ప్రపంచంలోనే అతిపెద్ద బీచ్ క్లీనింగ్ కార్యక్రమం జరిగిందని సీఎం జగన్ చెప్పారు. దాదాపు 76 టన్నుల ప్లాస్టిక్‌ను సముద్రం తీరం నుంచి తొలగించారు. భూమిపై 70

### ఏపీలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై బ్యాన్ ప్రకటించిన సీఎం జగన్

శాతం ఆక్సిజన్ సముద్రం నుంచే వస్తోంది. అందుకే సముద్రాన్ని కాపాడుకోవాలి. అలాగే ఏపీ తీరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులందరిదీ అని ఆయన పిలుపు ఇచ్చారు.పార్లే సంస్థ సముద్రం నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను బయటకు తీస్తుంది. రీసైకిల్ చేసి పలు ఉత్పత్తులు తయారు చేస్తుంది. అంతేకాదు.. పార్లే ఫ్యూచర్ ఇనిస్టిట్యూట్‌ను ఏపీలో ఏర్పాటు చేయనున్నారు అని సీఎం జగన్ వెల్లడించారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీల బ్యాన్ తొలి అడుగుగా అభివర్ణించిన సీఎం జగన్.. 2027 కల్లా ఏపీని ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్‌గా మారుస్తామని ప్రకటించారు. ప్లాస్టిక్ నుంచి రీసైక్లింగ్ నుంచి తయారు చేసిన షూస్, కళ్ల జోడులను స్వయంగా ఆయన చూపించారు. ప్లాస్టిక్ కాలుష్యం నియంత్రణలో భాగంగా.. ఏపీలో ఇక నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై బ్యాన్ ప్రకటించిన సీఎం జగన్.. గుడ్డలతో చేసిన ఫ్లెక్సీలకు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఇక పర్యావరణాన్ని రక్షిస్తూనే.. ఆర్థిక పురోగతి సాధించాలన్నారాయన. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు నాలుగు వేల చెత్త సేకరణ వాహనాలను ఏర్పాటు చేశాం అని సీఎం జగన్ తెలిపారు. అనంతరం ఎంవోయూ)పై సంతకాలు జరిగాయి. ఇప్పటికే తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలు అవుతున్న విషయం తెలిసిందే.

# ప్రజాస్వామ్యంలో ఉన్నామా? రాచరికంలో ఉన్నామా?

### ఏపీ ముస్సోలినిగా మారిని జగన్ రెడ్డి
### యనమల రామకృష్ణుడు

అమరావతి నియంతలా ప్రజలను గుప్పిట్లో పెట్టుకుందామన్న రాజ్యాంగేతర శక్తులు చరిత్రలో కనుమరుగయ్యారు. కుప్పంలోశ్రీ నారా చంద్రబాబు నాయుడి పర్యటనపై వైసీపీ గూండాల దాడి పిరికిపంద చర్య అని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అల్లర్లను ప్రోత్సహించేది పిరికిపందలే. తరచూ ప్రతిపక్ష నేత పర్యటనను అడ్డుకోవటం, దాడులకు పాల్పడటం ఏపీలో తప్ప దేశంలో మరెక్కడైనా ఉందా? నాడు జగన్ రెడ్డి తాత రాజారెడ్డి ప్యాక్షన్ ని పెంచి పోషిస్తే నేడు జగన్ రెడ్డి మళ్లీ రాష్ట్రంలో ఫ్యాక్షనిజానికి, రౌడీయిజానికి రెక్కలు తొడిగారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రశ్నించినవారిపై దాడులు చేయిస్తూ , ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తూ నియంతృత్వంలో ముస్సోలినిని



మరిపిస్తున్నారు. ముస్సోలినికి ఉన్న హ్రస్వ దృష్టి, అహంకార, అర్థం చేసుకోలేని లక్షణం జగన్ రెడ్డిలో అచ్చొచ్చినట్టు కన్పిస్తున్నాయి. చరిత్రలో నియంతలు, రౌడీల పరిస్థితి ఏమైందో జగన్ రెడ్డి గమనించాలి. ఓటు అనే ఆయుధంతో జగన్ రెడ్డి అరాచక, ఫ్యాక్షన్ పాలనను అంతమెందించేందుకు ప్రజలు ఆకలితో ఉన్న సింహాల్లా ఎదురు చూస్తున్నారు. ఇటలీలో ఫాసిజం సృష్టికర్త ముస్సోలికి పట్టిన గతే ఏపీలో జగన్ రెడ్డికీ పడుతుందని అన్నారు.పోలీసుల ఏకపక్ష వైఖరి సరికాదు, అధికారం ఏ రాజకీయ పార్టీకి అధికారం శాశ్వతం కాదు. పోలీసులు నిష్పక్షపాతంగా, చట్టబద్ధంగా వ్యవహరించాలి. వైసీపీకి కొమ్ముకాస్తున్న పోలీసులకు భవిష్యత్ లో ఇబ్బందులు తప్పవు. శాంతి భద్రతుల కాపాడాల్సి పోలీసులు రౌడీలు, గూండాలైన వైసీపీ నేతలు, కార్యకర్తలు చేసిన తప్పులకు శిక్షలు పడకుండా చట్టం నుంచి వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తప్పులు చేసిన వైసీపీ నేతల్ని, వారి తప్పుడు పనులకు సహకరించిన పోలీసులను కలిపి శిక్షిస్తామని అన్నారు.

# కిలో మీటర్లు25 వేల మందితో 40 పాయింట్ల సముద్ర తీర స్వచ్ఛత

### సముద్ర తీర ప్రాంతాన్ని కాపాడుకుందాం
### రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

విశాఖపట్నం,ఆగస్టు,26 సముద్ర తీర ప్రాంతాన్ని అందరమూ కాపాడుకుందామని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు. అమెరికాకు చెందిన పార్లె ఫర్ ది ఓషన్స్ సంస్థతో బీచ్ శుభ్ర పరచే కార్యక్రమంను రామకృష్ణ బీచ్ లో భారీ ఎత్తున శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లె సంస్థతో తీర ప్రాంత స్వచ్ఛత పై ఒప్పందం చేసుకుంటున్నట్లు చెప్పారు. సముద్ర తీర ప్రాంతాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశంలో మొట్టమొదటి కార్యక్రమని తెలిపారు. విశాఖలో 25 వేల మందితో 28 కిలో మీటర్ల దూరం 40 పాయింట్లలో మెగా



సముద్ర తీర స్వచ్ఛత కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖల మంత్రి గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. పార్లె సంస్థ తో ఒప్పందం చేసుకుంటున్నామని, రీ సైక్లింగ్ ద్వారా వివిధ వస్తువులను తయారు చేస్తారన్నారు. తీర ప్రాంతం అధికంగా ఉన్న రాష్ట్రంగా ఆయన వివరించారు. అందరమూ నగరాన్ని సుందరంగా ఉంచుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకొందామన్నారు. 25 వేల మందితో 28 కిలో మీటర్ల దూరం 40 పాయింట్ల మెగా సముద్ర తీర స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరమూ తీసుకుంటామన్నారు. సముద్ర తీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున మాట్లాడుతూ 25 వేల మందితో 28 కిలో మీటర్ల దూరం 40 పాయింట్ల మెగా సముద్ర తీర స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకుందామన్నారు. పార్లె సంస్థ ప్రతినిధి సిరిల్ మాట్లాడుతూ ఇండియా గొప్ప దేశమని, ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో తీరప్రాంత స్వచ్ఛత కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు మనిషి అవయవాలకు నష్టం కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున, నగర పోలీసు కమిషనర్ శ్రీకాంత్, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, జివిఎంసి కమిషనర్ లక్ష్మిశ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి సంపత్ కుమార్, పార్లె ఫర్ ఓషన్స్ సిరిల్ ప్రతినిధి త్రిపాఠి, జిల్లా అధికారులు, జివిఎంసి అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీచ్ శుభ్ర పరచే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏపీ సీఎం జగన్‌కు ఊరట..వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు

అమరావతి : వివిధ నేరారోపణలు ఎదుర్కొంటున్న ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టు నుంచి ఊరట లభించింది . సీబీఐ కోర్టులో రోజువారీ విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి జగన్‌కు మినహాయించింది . రోజువారీ విచారణకు హాజరుకావాలన్న సీబీఐ కోర్టు ఉత్తర్వులను రద్దు చేసింది . తన బదులు న్యాయవాది హాజరుకు అనుమతివ్వాలన్న జగన్ అభ్యర్థనకు అంగీకారం తెలిపింది . సీబీఐ కోర్టు తప్పనిసరి అన్నప్పుడు హాజరుకావాలని హైకోర్టు ఆదేశించింది .



# సుప్రీంకోర్టులో లైవ్ స్ట్రీమింగ్.. 71 ఏళ్ల చరిత్రలో తొలిసారి

న్యూఢిల్లీ: 71 ఏళ్ల సుప్రీంకోర్టు చరిత్రలో తొలిసారి విచారణలు లైవ్‌లో ప్రసారం చేశారు. అయితే ఇవాళ లైవ్ స్ట్రీమింగ్‌ను కేవలం సీజేఐ ఎన్వీ రమణ వీడ్కోల కోసం మాత్రమే వాడారు. సంప్రదాయం ప్రకారం.. సీజేఐ ఎన్వీ రమణతో పాటు తదుపరి సీజే ఉన్న ధర్మాసనం విచారణను ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఎన్వీ రమణ ఇవాళ రిటైర్ అయిన విషయం తెలిసిందే. జస్టిస్ యూయూ లలిత్ 49వ సీజేగా విధులు నిర్వర్తించనున్నారు. ఎన్ఐసీ వెబ్ పోర్టల్‌లో ఈ కార్యక్రమాన్ని లైవ్ చేశారు.రాజ్యాంగపరంగా కీలకమైన కేసులకు సంబంధించిన విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేందుకు గతంలో త్రిసభ్య ధర్మాసనం అనుమతి ఇచ్చింది. 2018, సెప్టెంబర్ 26వ తేదీన అప్పటి సీజే దీపక్ మిశ్రా, జస్టిస్ ఏఎం ఖాన్‌విల్కర్, జస్టిస్ డీవై చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం ఆ తీర్పును వెలువరించింది. అయితే సీజేఐ రమణ రిటైర్మెంట్ లోపే లైవ్ ప్రసారాలను ప్రారంభించాలని గతంలో సుప్రీంకోర్టు తీర్మానించింది. కేసుల లైవ్ ప్రసారాల కోసం సుప్రీంకోర్టుకు చెందిన ఈ-కమిటీ ఇండిపెండెంట్ ఫ్లాట్‌ఫామ్‌ను డెవలప్ చేసింది.



# ఎన్టీఆర్‌ను అమిత్ షా కలవగానే చంద్రబాబుకు వణుకు మొదలైంది: మంత్రి రోజా

రాజమండ్రి: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిచ్చి ఆసుపత్రిలో చేరే రోజులు దగ్గరపడ్డాయని ఏపీ పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. కుప్పంలో చంద్రబాబు కోట కూలిపోతోందని.. అందుకే చంద్రబాబు పిచ్చిగా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా



చేశారు.కాగా, మంత్రి ఆర్కే రోజా.. పశ్చిమగోదావరిలోని రాజమండ్రిలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు పిచ్చి ఆసుపత్రిలో చేరే రోజులు దగ్గరపడ్డాయి. మొన్నటి వరకు ఓ ఫేక్ వీడియోతో చంద్రబాబు నాటకాలు ఆడారు. నిన్న కుప్పంలో మరో నాటకానికి తెరలేపారు. సీఎం ఏం చేసినా రాద్ధాంతం చేయాలని బాబు చూస్తున్నారు. చంద్రబాబును కుప్పం ప్రజలు కూడా నమ్మడం లేదు. కుప్పంలో తన కోట కూలిపోతోందని బాబు భయపడుతున్నాడు. అందుకే తన కార్యకర్తలను రెచ్చగొడుతూ ఓ అమ్మాయి అని కూడా చూడకుండా ఆమె మీద దాడి చేశారు. ఎప్పుడైతే కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. నటుడు జూనియర్ ఎన్టీఆర్‌ను కలిసి మాట్లాడారో.. అప్పటి నుంచి చంద్రబాబులో వణుకు మొదలైంది. రాజకీయంగా కాదు.. అన్ని రకాలుగా చంద్రబాబును ప్రజలు అసహ్యించుకుంటున్నారని బాబు.. ఇలా పిచ్చిగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.

# కుప్పం నియోజకవర్గంపై కక్షగట్టి దౌర్జన్యాలు : చంద్రబాబు

అమరావతి : కుప్పం నియోజకవర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబు మూడోరోజు పర్యటించారు. మోడల్ కాలనీలో ఆయన పర్యటించి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. టీడీపీ హయాంలో 650 గృహాలతో మోడల్ కాలనీ నిర్మాణం ప్రారంభించామని వన్ ప్లస్ త్రీ విధానంలో మూడు వేల మందికి ఇవ్వాలని ప్రణాళిక చేశామని పేర్కొన్నారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఇళ్ల విస్తరణ ఆపేశారని అన్నారు.కుప్పంపై



ప్రేమ ఉంటే మరో 10 వేల ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుప్పం నియోజకవర్గంపై కక్షగట్టి దౌర్జన్యాలు చేస్తున్నారని ఆరోపించారు. పేదవాడి పొట్టనింపే అన్న క్యాంటీన్‌ను ధ్వంసం చేశారని మండి పడ్డారు. పేదలకు అన్నం పెట్టే పార్టీ టీడీపీని, పేదల పొట్టకొట్టే పార్టీ వైసీపీ అని ఎద్దేవా చేవారు. ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని నీచ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. తాను సీఎంగా ఉన్నప్పుడు నియంతలా వ్యవహరించి ఉంటే జగన్ బయట తిరిగేవారా అని ప్రశ్నించారు.

# కాంగ్రెస్ పార్టీకి గులాంనబీ ఆజాద్ రాజీనామా

న్యూఢిల్లీ: సీనియర్ నేత గులాంనబీ ఆజాద్.. కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఆయన ఇవాళ ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. జమ్మూకశ్మీర్ మాజీ సీఎం ఆజాద్.. పార్టీకి చెందిన అన్ని పోస్టుల నుంచి తప్పుకుంటున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీకి అయిదు పేజీల లేఖను ఆయన రాశారు. పార్టీలో సంప్రదింపుల ప్రక్రియ లేకుండాపోయిందని ఆజాద్ ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ వైస్ ప్రెసిడెంట్ అయ్యాక పార్టీ నాశనమైనట్లు ఆయన తెలిపారు.ఆజాద్ రాజీనామాతో కాంగ్రెస్ పార్టీకి భారీ జలక్ తగిలినట్లు అయ్యింది. ఇటీవల మరో సీనియర్ నేత ఆనంద్ శర్మ కూడా ఆ పార్టీకి చెందిన కీలక పోస్టుకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఏఐసీసీ కోటరీలో పట్టుదల, సత్తా లోపించిందన్నారు. ఈ నేపథ్యంలో చాలా బాధాకర రీతిలో 50 ఏళ్లు సేవ చేసిన పార్టీ నుంచి తప్పుకుంటున్నట్లు ఆజాద్ తన లేఖలో తెలిపారు.రాహుల్ గాంధీ వైఖరిపై ఆజాద్ తీవ్ర విమర్శలు చేశారు. రాహుల్ అపరిపక్వత పార్టీలో ఉన్న సంప్రదింపుల వ్యవస్థను నాశనం చేస్తోందని పేర్కొన్నారు. చాన్నాళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీలో కొందరు సీనియర్ నేతలు అధిష్టానంపై గుర్రుగా ఉన్న విషయం తెలిసిందే. జీ-23 తిరుగుబాటుదారుల్లో గులాంనబీ ఆజాద్ కీలక వ్యక్తిగా నిలిచారు.



# సంపాదకీయం

శనివారం 27-08-2022

## కాంగ్రెస్ కు కలిసి రాని కలం

ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడ వెతుక్కుంటే, పోయినదేదో దొరికే అవకాశం అంతో ఇంతో ఉంటుంది. అంతే కానీ, ఎక్కడో పారేసుకుని ఇంకెక్కడో వెతుక్కుంటే ఫలితం ఉండదు సరి కదా, ప్రయాస మిగులుతుంది. ఇప్పుడు అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి, అచ్చం అలాగే, వుంది. నిజమే, కాంగ్రెస్ పార్టీకి గాంధీ నెహ్రూకుటుంబం ఒక అసెట్., అలాగే ఒక లయబిలిటీ కూడా. అందుకే, కాంగ్రెస్ పార్టీ బలం, బలహీనత రెండూ నెహ్రూ గాంధీ కుటుంబమే, అనే నానుడి ఒకటి బలంగా నాటుకు పోయింది. కానీ, అదంతా గతం, ఇప్పుడు పరిస్థితి అది కాదు. నడుస్తున్న చరిత్రలో జరుగుతన్న పరిణామాలను గమనిస్తే, నెహ్రూ గాంధీ కుటుంబం బలం కంటే, బలహీనతే బలంగా కనిపిస్తోంది. ఎవరు అవునన్నా, ఎవరు కాదన్నా, సోనియా గాంధీ చాలా వరకు కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకు పోయారు. పార్టీ మీద పట్టును నిలుపుకున్నారు. పడిలేచిన కెరటంలాగా, పదేళ్ళ విరామం తర్వాత అయినా, 2014లో కాంగ్రెస్ సారధ్యంలో సంకీర్ణ (యూపీఏ) ప్రభుత్వం ఏర్పాటులో కీలక భూమికను పోషించారు. అలాగే, తిరిగి 2009 మరో మారు కాంగ్రెస్ పార్టీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ, 2014లో సోనియా, రాహుల్ గాంధీ సారధ్యంలోనే కాంగ్రెస్ పార్టీ ఓడి పోయింది. అధికారం కోల్పోయింది. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా లోక్ సభలో పార్టీ బలం రెండంకెల స్థాయికి పడిపోయింది. తిరిగి 2019లో తొలిసారిగా, రాహుల్ గాంధీ సారధ్యంలో అదే స్థాయిలో ఓడిపోయింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమై పదేళ్ళు పూర్తవుతున్నాయి. ఈ నేపధ్యంలో మళ్ళీ మరోమారు కాంగ్రెస్ పార్టీ అధికార పీఠం అందుకోగలదా? అంటే, అనుమానం లేకుండా అయ్యే పనికాదనే సమాధానమే వస్తోంది. నిజమే, ప్రస్తుతం తిరుగులేదన్నట్లు వెలిగి పోతున్న బీజేపీ వెలుగులు రేపటి 2024 ఎన్నికల్లోనూ, కాదంటే ఆ తర్వాత ఐదేళ్లకు వచ్చే, 2029 ఎన్నికల్లో కనుమరుగైతే కావచ్చును. కానీ, ఆ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ భర్తీ చేస్తుందా? చేయగలదా ? అంటే, నెహ్రూ గాంధీ కుటుంబ సారధ్యంలో అది అయ్యే పని కాదనే సమాధానమే వస్తోంది. నెహ్రూ నుంచి సోనియా గాంధీ వరకు, కాంగ్రెస్ పార్టీకి ఎన్ని ఎదురు దెబ్బలు తగిలినా, ఉపద్రవాలు ఎదురైనా నెహ్రూ గాంధీ కుటుంబం పార్టీని కాపాడుతూ వచ్చింది. ముఖ్యంగా ఇందిరా గాంధీ, ఒకటికి రెండు సార్లు నిట్టనిలువునా చీలినా పార్టీ మీద పట్టును నిలుపుకుంటూ వచ్చాను. చీలిక వర్గాలు కాలగతిలో కలిసిపోయాయి. ఇందిరాగాంధీ తర్వాత, రాజీవ్ గాంధీ, సోనియ గాంధీ ప్రత్యక్షంగా కాకుంటే పరోక్షంగానే అయినా పార్టీ మీద పట్టును నిలుపు కుంటూ వచ్చారు. అయితే ఇప్పుడు, సోనియా గాంధీ అనారోగ్యం కారణంగా క్రియాశీలకంగా బాధ్యతలు నిర్వహించలేని స్థితిలో ఉన్నారు. రాహుల్ గాంధీ పార్టీ బాధ్యతలు తీసుకునేందుకు ముందుకు రావడం లేదు. దీంతో కాంగ్రెస్ తిరిగి కోలుకోవడం అయ్యే పని కాదని, అందరూ అంగీకరిస్తున్నారు. ఓ వంక వరస ఓటములు పార్టీని వెంటాడుతుంటే, మరో వంక తరతరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు పార్టీ వదిలి పోతున్నారు. అలాగే, ఇంతకు ముందు ఎప్పుడు లేని స్థాయిలో పార్టీలో అసమ్మతి రగులుతోంది. ఏకంగా 23 మంది పార్టీ సీనియర్ నేతలు, జీ 23 పేరిట ఒక అసమ్మతి వేదికను ఏర్పాటు చేశారు. అందులో సభ్యులుగా ఉన్నగులాం నబీ ఆజాద్,ఆనంద్'శర్మవంటి వంటి సీనియర్ నాయకులు పార్టీ పదవులు ఇస్తామన్నా వద్దంటున్నారు. సున్నితంగా తిరస్కరిస్తున్నారు. ఈ పరిస్థితులు పరిణామాలను గమనిస్తే, కాంగ్రెస్ పార్టీ సమీప భవిష్యత్ లో కోలుకోవడం, మళ్ళీ మరో మారు అధికారంలో భాగస్వామి కావడం కాని పనిగానే పరిశీలకులు భావిస్తున్నారు. జైవీర్ షెర్గిల్ కంటే ముందు పలువురు నేతలు కూడా కాంగ్రెస్‌లోని అనేక ముఖ్యమైన పదవులకు రాజీనామా చేశారు. ఇటీవల, కాంగ్రెస్ జమ్ము కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి గులాం నబీ ఆజాద్‌ను ప్రచార కమిటీకి అధిపతిగా నియమించింది. అయితే అతను పార్టీ ప్రతిపాదనను తిరస్కరించారు. మరోవైపు, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రముఖుడు ఆనంద్ శర్మ కూడా పార్టీ రాష్ట్ర యూనిట్ పాలక కమిటీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఈ ఏడాది చివర్లో హిమాచల్ ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆనంద్ శర్మ ఈ చర్య తీసుకోవడం కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. అదొకటి అలా ఉంటే రాహుల గాంధీ కాదంటే, ప్రియాంకా వాద్రాకు పార్టీ పగ్గాలు అప్పగించాలనే ప్రతిపాదన విషయంలోనూ పార్టీలో పెద్దగా ఆసక్తి కనిపించడం లేదని అంటున్నారు. ఏ చెట్టూ లేని చోట ఆముదం చెట్టే మహా వృక్షం అన్నట్లుగా, ప్రియాంక పేరు తెర మీదకు వచ్చినా ఫలితమ ఉండదని అంటున్నారు. అందుకే, రాహుల్ గాంధీ చెప్పినట్లుగా పార్టీ అధ్యక్ష పదవిని గాంధీ నెహ్రూ కుటుంబం బయటి వారికి ఇవ్వడమే ఉత్తమమని, పరిశీలకులు అంటున్నారు

## టీడీపీకి బూస్ట్ ఇచ్చిన రఘురాముడు

విజయవాడ, ఆగస్టు 26, వైసీపీ పార్లమెంటు సభ్యుడు రఘురామ కృష్ణరాజు గత రెండున్నరేళ్ల నుంచి అసంతృప్తి నేతగానే కొనసాగుతున్నారు. ఆయన రెండున్నరేళ్ల నుంచి తన సొంత నియోజకవర్గమైన నరసాపురానికి కూడా రాలేకపోతున్నారు. ఢిల్లీలోనే ఉండి రోజూ రచ్చబండ పేరుతో వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే ఆయన తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా సర్వే నిర్వహించినట్లు చెబుతున్నారు. అత్యధిక శాంపిల్స్ తో శాస్త్రీయంగా ఈ సర్వే నిర్వహించినట్లు రఘురామ కృష్ణరాజు చెబుతున్నారు. ఖచ్చితంగా వైసీపీ ఓటమి ఖాయమని, టీడీపీ గెలుపు తథ్యమని తన సర్వేలో వెల్లడయిందని ఆయన తెలిపారు. ఈ ఏడాది జూన్ నుంచి జులై మొదటి వరకు ఈ సర్వే నిర్వహించినట్లు ఆయన చెబుతున్నారు. తాను చేయించిన సర్వేలో 93 స్థానాలను ఖచ్చితంగా టీడీపీ గెలుచుకుంటుందని తేలిందన్నారు. ఇక టీడీపీ, వైసీపీకి మధ్య కీ ఫైట్ అనేక స్థానాల్లో ఉందని, అందులో సగం స్థానాల్లో గెలిస్తే తెలుగుదేశం పార్టీకి 127 స్థానాలను సులువుగా గెలుచుకుంటుందని ఆయన చెప్పారు. వైసీపీకి కేవలం ఏడు నుంచి ఎనిమిది స్థానాల్లో మాత్రమే ఖచ్చితంగా గెలుస్తుదదన్నారు. కీ ఫైట్ ఉన్న స్థానాల్లో వైసీపీ 90 శాతం గెలిస్తే ఆ పార్టీ 73 స్థానాలకే పరిమితమవుతుందని రఘురామ కృష్ణరాజు తెలిపారు. ఇక రాయలసీమలోని చిత్తూరు, అనంతపురం జిల్లాలో టీడీపీ అధిక స్థానాలను సాధిస్తుందని ఆయన తెలిపారు. కర్నూలు జిల్లాలో టీడీపీ బాగా పుంజుకుందన్నారు. కడప జిల్లాలో మాత్రం వైసీపీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని, ఇక ఉభయ గోదావరి, విశాఖపట్నం, గుంటూరు జిల్లాల్లో జనసేన ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఆయన సర్వేలో తేలింది. ఏతావాతా రఘురామ కృష్ణరాజు చేయించిన సర్వేలో టీడీపీ విజయం ఖాయమని తేలిందని ఆయన చెబుతున్నారు. పథకాల పట్ల ప్రజలు సంతృప్తికరంగా లేరని, ఎక్కువ మంది ప్రభుత్వ మార్పును కోరుకుంటున్నారని తన సర్వేలో తేలినట్లు ఆయన తెలిపారు. జనసేన, టీడీపీ కలిస్తే వార్ వన్ సైడ్ గా ఉంటుందని కూడా ఆయన చెప్పారు. ఇంతవరకూ బాగానే ఉన్నా రఘురామ కృష్ణరాజు సర్వే పట్ల సోషల్ మీడియాలో

సెటైర్లు వినిపిస్తున్నాయి. మరో లగడపాటి బయలుదేరాడంటూ కామెంట్స్ చేస్తున్నారు. గతంలో మాజీ ఎంపీ లగడపాటి సర్వేలు ఒక విశ్వసనీయత ఉండేది. అయితే గత ఎన్నికల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో ఆయన చేయించిన సర్వేలు ఫెయిల్ కావడంతో ఇకపై తాను సర్వేలు చేయించనని ఒట్టేసి చెప్పారు. రాజకీయాల నుంచే కాదు సర్వేల నుంచి కూడా సన్యాసం తీసుకున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు రఘురామ కృష్ణరాజు కూడా లగడపాటి బాటలోనే నడుస్తున్నారన్న సెటైర్లు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. ఇంతకీ ఆయన నరసాపురం పార్లమెంటు స్థానం గురించి సర్వేలో ఏమొచ్చిందని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. జాతీయ మీడియా సంస్థలయిన టైమ్స్ నౌ, ఇండియా టుడే, ఇండియా టీవీ ల సర్వేలకు పోటీగా టీడీపీని జాకీ పెట్టి లేపేందుకు రాజుగారు ఈ సొంత సర్వేలను బయటకు తెచ్చారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. మొత్తం రఘురామ కృష్ణరాజు నిర్వహించిన సర్వే మాత్రం టీడీపీ వర్గాల్లో కొంత బూస్ట్ నిచ్చిందనే చెప్పాలి. నిజంగా ఆయన చేసిన సర్వే నిజమయితే పార్లమెంటు సభ్యుడిగా ఎందుకు రాజీనామా చేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే రాజీనామా చేసి తిరిగి పోటీ చేసి గెలుస్తానన్న రఘురామ కృష్ణరాజు ఎందుకు వెనక్కు తగ్గారో చెప్పాలంటున్నారు. వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తాజాగా ఈరోజు రాజీనామా చేయాలని ట్వీట్ చేశారు.

## శ్లాబులతో గ్రానైట్ పరిశ్రమకు కళ

ఒంగోలు, ఆగస్టు 26, రాష్ట్రంలో గ్రానైట్ పరిశ్రమకు మంచి రోజులు వచ్చాయి. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గ్రానైట్ పరిశ్రమల నిర్వాహకులు శ్లాబ్ విధానాన్ని ప్రతిపాదించారు. చిన్న గ్రానైట్ పరిశ్రమలకు మేలు చేసేలా శ్లాబ్‌లను నిర్ణయించాలని కోరారు. దానిపై స్పందించిన వైఎస్ఆర్ 2009లో ఈ విధానాన్ని తీసుకువచ్చారు. ప్రతి కట్టర్‌కు రూ.14 వేల శ్లాబ్‌ను ఖరారు చేశారు. దీనిపై కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించారు. దీంతో ఈ విధానం అమలు కాలేదు. 2016లో అప్పటి ప్రభుత్వం జీవో 97 ద్వారా శ్లాబ్ విధానాన్ని ఉపసంహరించుకుంది. ఫలితంగా అప్పటికే ఆర్థిక మాంద్యంలో గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న గ్రానైట్ కర్మాగారాలు మరింత ఇబ్బందుల్లో పడ్డాయి.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 7 వేల గ్రానైట్ కర్మాగారాల్లో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు మూతపడ్డాయి. వీటిపై ఆధారపడిన వేలాది కార్మికులు, రవాణా, మార్కెటింగ్ రంగాల వారు ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారు. ఇదే సమయంలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌ను పలువురు గ్రానైట్ పరిశ్రమల నిర్వాహకులు, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన వారు కలిశారు. వారి కష్టాలను వివరించారు.గ్రానైట్ రంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రానైట్ పరిశ్రమలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం అందరికీ ఆమోదయోగ్యమైన శ్లాబ్ విధానానికి చర్యలు ప్రారంభించారు. గ్రానైట్ పరిశ్రమల నిర్వాహకులతో గనుల శాఖ అధికారులు పలుసార్లు సమావేశమయ్యారు. స్లాబ్ విధానం, ప్రయోజనాలు, ఆచరణ యోగ్యమైన విధానాలపై చర్చించారు. ఎవరైతే ఈ విధానం పట్ల ఆసక్తి చూపుతారో, వారు స్వచ్ఛందంగా దీని పరిధిలోకి వచ్చేందుకు వీలుగా నిర్ణయం తీసుకున్నారు. అయితే, కోర్టు తుది తీర్పుకు లోబడి ఈ విధానం అమలవుతుందని జీవోలో పేర్కొన్నారు.స్టోన్ కటింగ్, క్వాలిటీ పరిశ్రమల్లో గ్రానైట్ బ్లాకులపై వసూలు చేసే సీనరేజి ఫీజుకు కూడా ప్రభుత్వం శ్లాబ్ విధానాన్ని మళ్లీ అమల్లోకి తెచ్చింది. ప్రకాశం జిల్లాలో సింగిల్ బ్లేడ్‌కి రూ.27 వేలు, మల్టీ బ్లేడ్‌కి రూ.54 వేలు రేటుగా నిర్ణయించింది. ఉత్తరాంధ్ర,

రాయలసీమ జిల్లాల్లో సింగిల్ బ్లేడ్‌కు రూ.22 వేలు, మల్టీ బ్లేడ్‌కు రూ.44 వేలు రేటుగా నిర్ణయించింది. ఇప్పటికే మూతపడిన పరిశ్రమలు శ్లాబ్ విధానంతో తిరిగి తెరుచుకుంటాయి. అంతే కాదు.. ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ కాకుండా రెండో రకంతో ఉన్న చిన్న సైజ్ గ్రానైట్ బ్లాక్‌లను కూడా వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుంది. ఇప్పటివరకు వృధాగా వదిలేస్తున్న ఈ ఖనిజాన్ని కూడా దేశీయ అవసరాలకు అనుగుణంగా చిన్న సైజుల్లో తయారుచేసి, మార్కెట్ చేసుకోవచ్చు. దీనివల్ల దేశీయ మార్కెట్‌లో అన్ని వర్గాల వారికి వారి అవసరాలకు అనుగుణమైన గ్రానైట్ పలకలను అందించే వెసులుబాటు కలుగుతుంది. మరోవైపు గ్రానైట్ పరిశ్రమలు ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో గ్రానైట్, కట్టింగ్, పాలిషింగ్, రవాణా, మార్కెటింగ్ రంగాల్లో పెద్ద ఎత్తున స్థానికులకు ఉపాధి లభిస్తుంది.

## టిక్కెట్స్ ప్లీజ్...

గుంటూరు, ఆగస్టు 26,ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో టీడీపీ అధినేత చంద్రబాబు జాప్యం చేస్తారనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో ఉంది. పైకి చెప్పకపోయినా.. తెలుగు తమ్ముళ్లు అంతర్గత భేటీలలో.. ప్రైవేట్ సంభాషణల్లో తెగ చికాకు పడుతుంటారు. దీనికి విరుగుడు కనిపెట్టాలని అనుకున్నారో ఏమో.. వాళ్లు పెట్టిన రివర్స్ ఫిట్టింగ్ అధిష్ఠానానికి పెద్ద షాకే ఇచ్చిందట. నియోజకవర్గాల ఇంఛార్జులే తమకు టికెట్లు ఖరారైనట్టుగా పెద్ద ఎత్తున ప్రచారం చేసేసుకుంటున్నారట. ఆ మధ్య చంద్రబాబు నిర్వహించిన సమీక్షలకు వెళ్లిన ఇంఛార్జుల్లో మెజారిటీ నేతలు ఈ తరహా ప్రచారం చేసుకోవడం అధినేతకు తలనొప్పిగా మారిందట.నాలుగు రోజులపాటు కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు, కడప, చిత్తూరు, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన 17 అసెంబ్లీ సెగ్మెంట్లపై సమీక్షలు చేశారు చంద్రబాబు. నియోజకవర్గాలోని పరిస్థితులతోపాటు.. ఇంఛార్జుల పనితీరుపై సమగ్రంగా చర్చించారట. ఇంఛార్జులకు సంబంధించి తన వద్ద ఉన్న రిపోర్టులను బయటకు తీసి పరిస్థితిని వివరించారట. అక్కడ పార్టీ పరిస్థితి? కుల సమీకరణాలు లెక్కలు బయటకు తీశారట. చురుకుగా లేని కొందరు ఇంఛార్జులకు చిన్నసైజు క్లాస్ తీసుకున్నట్టు సమాచారం. అవనిగడ్డ, పెనమలూరు, ఆళ్లగడ్డ, మార్కాపురం, గుడివాడ, గుంటూరు-ఈస్ట్, ఒంగోలు, రాజంపేట, పుంగనూరు సెగ్మెంట్లల్లో ఫోకస్ పెంచాలని చంద్రబాబు సూచించారట. ప్రతి 3 నెలలకోసారి ఇంఛార్జులతో సమీక్షలు ఉంటాయని.. ఈలోగా పనితీరు మెరుగు పర్చుకోకపోతే టికెట్ ఉండబోదని చంద్రబాబు స్పష్టం చేశారట.సమీక్షల్లో జరిగింది ఒకటైతే.. సమావేశాల తర్వాత నియోజకవర్గాలకు వెళ్లిన ఇంఛార్జులు చేసుకున్న ప్రచారం మరొకటి. సమావేశాలకు పిలిచి తమకు టికెట్లు ఖరారు చేశారని ఊదరగొట్టేశారట. దీంతో లోకల్ టీడీపీ నాయకులు, శ్రేణులు నిప్పులు చెరుగుతున్నారట. నియోజకవర్గాల్లో పార్టీ నేతలను వాకబు చేయకుండా ఎలా టికెట్లు ఖరారు చేస్తారని జిల్లా, ప్రాంతీయ టీడీపీ సమన్వయ కర్తలపై కస్సుమన్నారట తెలుగు తమ్ముళ్లు. అదేం లేదని పార్టీ నేతలు వారించినా.. పట్టించుకోవడం లేదట లోకల్ కేడర్. అసలేంటీ గొడవ.. టికెట్ల విషయం ఎందుకొచ్చింది అని పార్టీ నేతలు ఆరా తీస్తే.. వాళ్లకు అసలు విషయం తెలిసిందట.సమీక్షలకు వచ్చిన ఇంఛార్జుల్లో కొందరు ఈ విధంగా ప్రచారం చేసుకోవడంతో లేనిపోని గందరగోళానికి దారితీసిందని గ్రహించారట. ఈ విషయం తెలిసి టీడీపీ అధిష్ఠానం కంగుతిందట.చంద్రబాబు టికెట్స్ ప్రకటించడం ఎలాగూ ఆలస్యం అవుతుందని.. ఇంఛార్జులు ఇలా ముందుగానే తమ పేర్లను చర్చకు పెట్టేశారని పార్టీ వర్గాలు అనుమానిస్తున్నాయి. హైకమాండ్‌పై ఒత్తిడి పెరిగి టికెట్స్ ఖరారు చేస్తారనే లెక్కలు వేసుకుని ఉంటారని అభిప్రాయ పడుతున్నారు. దీనిపై పార్టీ వర్గాల్లో సెటైర్లూ పేలుతున్నాయి. చంద్రబాబు మాత్రం సీరియస్‌గానే తీసుకున్నట్టు టాక్. మరి.. ఆయనే మంత్రం వేస్తారో చూడాలి.

## అనిల్ కు సొంత ఇంటి పోరు

నెల్లూరు, ఆగస్టు 26, (న్యూస్ పల్స్)మొన్నటి దాకా చిన్నా..పెద్దా తేడా లేకుండా అందరిపైనా నోరు పారేసుకున్నారు. అందుకు బహుమతిగా మంత్రి పదవి ఊడింది. తాజా మంత్రి కాకాణిపైనా రెచ్చిపోయారు. సీన్ కట్ చేస్తే.. నెల్లూరు జిల్లా వైసీపీ నేతలంతా కలిసి తోక కట్ చేసి ఓ మూలన పడేశారు. ఆయనే మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ వరుస పరాభవాలతో ఇప్పటికే తలపట్టుకుంటున్న అనిల్ కు ఇప్పుడు సొంత బాబాయ్ రూపంలో మరో గండం తరుముకొస్తోంది. 2024 ఎన్నికల్లో అనిల్ కు చుక్కలు చూపిస్తానంటున్నారు ఆయన బాబాయ్, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్.నిన్నటి దాకా అనీల్ కుమార్ ను అన్నీ తానై నడిపిన రూప్ కుమార్ ఒక్కసారిగా అబ్బాయ్ అనిల్ పై ఇంతలా ఎందుకు తిరుగుబాటు చేస్తున్నారనే చర్చ ఇటు పార్టీలోనూ, అటు నెల్లూరు జనంలోనూ కూడా ఓ రేంజ్ లో జరుగుతోందిజరుగుతోంది. అనిల్ ను చేరదీసి కార్పొరేటర్ ని చేసి, నెల్లూరు నగర ఎమ్మెల్యే టిక్కెట్టు ఇప్పించిన ఆనం కుటుంబాన్నే వెన్నుపోటు పొడిచారు అనిల్ కుమార్ యాదవ్. అనిల్ కు రూప్ కుమార్ అండ అంతా..ఇంతా కాదు. నెల్లూరులో అనిల్ రాజకీయాలు చేయడానికి ఒక రకంగా రూప్ కుమారే కారణం. నోటి దురుసుతో అందరినీ దూరం చేసుకున్న అనిల్ కు ఇప్పుడు బాబాయ్ రూప్ కుమార్ తలనొప్పిగా మారారు.అనిల్ ఆఫీసుకు కొద్ది దూరంలో జగనన్న భవన్ అని కొత్త కార్యాలయాన్ని రూప్ కుమార్ ప్రారంభించారు. కార్యకర్తలను భారీగా సమీకరించి అనిల్, తాను విడిపోయామనే సంకేతం పంపారు రూప్ కుమార్. అది జరిగిన రెండు రోజులకే రూప్ కుమార్ వర్గంపై కేసులు బనాయించే ప్రయత్నం చేసేలా పోలీసులను అనిల్ పురమాయించారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో రూప్ కుమార్ పోలీస్ స్టేషనులోనే తిష్టవేసి, తన అనుచరులను విడిపించుకున్నారు. అంతటితో ఆగకుండా అనిల్ ఇది జెస్ట్ ట్రయల్ మాత్రమే.. త్వరలో త్రిబులార్ సినిమా చూపిస్తానని హెచ్చరించారు.

## 'రియల్' అక్రమాలపై నుడా కొరడా

నెల్లూరు, ఆగస్టు 26,నెల్లూరు రూరల్ పరిధిలో 32.63 ఎకరాల్లో 7 లేఅవుట్లను ఏర్పాటు చేశారు. అందులో 6.3 ఎకరాల ఇరిగేషన్, ప్రభుత్వ పోరంబోకు స్థలాన్ని అక్రమించి లే అవుట్‌లో కలిపేసుకుని ప్లాట్లు వేశారు. పైగా ఈ లేఅవుట్లకు నుడా అనుమతులు కూడా లేకపోవడం గమనార్హం. ఈ విషయం కలెక్టర్ చక్రధర్‌బాబు దృష్టికి రావడంతో చర్యలకు ఉపక్రమించారు. భూ ఆక్రమణకు పాల్పడిన లేఅవుట్ల యజమానులకు నోటీసులు ఇచ్చారు. ఇందుకు బాధ్యులైన రెవెన్యూ, ఇరిగేషన్, టౌన్‌ప్లానింగ్ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నెల్లూరు అర్బన్ డెవలెప్‌మెంట్ అథారిటీ (నుడా) పరిధిలో లేఅవుట్లు ఏర్పాటు చేయాలంటే కచ్చితంగా నుడా అనుమతులు తప్పనిసరి. గతంలో టీడీపీ సర్కార్ హయాంలో వందల సంఖ్యలో అక్రమ లేఅవుట్లను వేశారు. అందులో 118 అక్రమ లేఅవుట్లను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుర్తించింది. వాటన్నింటికీ నోటీసులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ఎల్‌ఆర్‌ఎస్ (లేఅవుట్ రెగ్యులైజేషన్ స్కీమ్)ను ప్రవేశ పెట్టింది. ఈ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకొని క్రమబద్ధీకరించుకోవాలని నుడా చైర్మన్ ముక్కాల ద్వారాకనాథ్, వైస్ చైర్మన్ నందన్ లేఅవుట్ల యజమానులకు నోటీసులు జారీ చేశారు. నుడా పరిధిలో అక్రమ లేఅవుట్లను పూర్తి స్థాయిలో గుర్తించేందుకు నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, వైస్‌చైర్మన్ నందన్ ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయనున్నారు. మరో రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించనున్నారు. ఇప్పటికే నుడా అధికారులు జాబితాను సిద్ధం చేశారు. కార్పొరేషన్, మున్సిపాలిటీల కమిషనర్లు, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్‌లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్‌లు, ఎంపీడీఓ, డిప్యూటీ తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీలు, పోలీసుశాఖ అధికారులు ఈ బృందంలో ఉండనున్నారు.118 అక్రమ లేఅవుట్లలో 42 లేవుట్ల యజమానులు ఎల్‌ఆర్‌ఎస్ పథకం కింద క్రమబద్ధీకరించుకునేందుకు ముందుకు వచ్చారు. అందులో ఇప్పటికే 22 లేఅవుట్లను క్రమబద్ధీకరించుకుని నుడా అనుమతులు పొందారు. మరో 20 లేవుట్ల క్రమబద్ధీకరణ ప్రాసెస్‌లో ఉంది. కొన్ని అక్రమ లేవుట్లలోని ప్లాట్ల యజమానులు స్వయంగా 14 శాతం పన్నులు చెల్లించి క్రమబద్ధీకరించుకునేందుకు ముందుకు వచ్చారు. ఇప్పటికే 180 ప్లాట్ల యజమానులు క్రమబద్ధీకరించుకున్నారు. దీంతో నుడాకు రూ.50.46 లక్షలు ఆదాయం వచ్చింది. 118 అక్రమలేవుట్ల క్రమబద్ధీకరించుకుంటే మరో రూ.3.5 కోట్ల వరకు ఆదాయం రానున్నట్లు సమాచారం

## ఆ మూడు స్థానాలపైగురి

కాకినాడ, ఆగస్టు 26, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజకీయంగా పార్టీలకు చాలా సెంటిమెంట్ ఉన్న జిల్లా. ఇక్కడ ఎక్కువ సీట్లు ఏ పార్టీకి వస్తే ఆ పార్టీనే అధికారంలోకి వస్తుందని చెబుతారు. జిల్లాలో మొత్తం 19 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో నాలుగుచోట్ల గత మూడు ఎన్నికల్లో టీడీపీ గెలుపు మాటే మర్చిపోయింది. ఎన్ని ఈక్వేషన్స్ మార్చినా పసుపు జెండా కనిపించడం లేదు. కేడర్ బాగానే ఉన్నప్పటికీ లీడర్లు మాత్రం శ్రద్ధ పెట్టడం లేదట. 2004 తర్వాత కొత్తపేట, జగ్గంపేట, రంపచోడవరం, తుని నియోజకవర్గాలలో టిడిపిని పట్టించుకోవడం లేదు జనాలు.కొత్తపేటలో అయితే మరీ దారుణం. 1999లో ఇక్కడ టిడిపి చివరిసారిగా గెలిచింది. జగ్గంపేటలోనూ సేమ్ సీన్. ఈ రెండుచోట్లా మరో ట్విస్ట్ ఉంది. 1999 ఎన్నికల్లో టీడీపీ తరఫున బండారు సత్యానందరావు, జ్యోతుల నెహ్రూ ఎమ్మెల్యేలుగా గెలిచారు. వీరిద్దరూ ప్రస్తుతం టిడిపిలోనే ఉన్నారు. గత ఎన్నికల్లో సైకిల్ గుర్తుపైనే పోటీ చేశారు. కాకపోతే అప్పట్లో వాళ్లు పార్టీ మారి అదే నియోజకవర్గాల నుండి వేరే పార్టీ తరపున అసెంబ్లీకి వెళ్లారు. 2009 ఎన్నికల్లో బండారు సత్యానందరావు పీఆర్పీ నుంచి గెలిచారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో తిరిగి టిడిపిలోకి రీ ఎంట్రీ ఇచ్చి.. 2014, 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. జ్యోతుల నెహ్రూ 1999లో టీ డీ పీ తరపున గెలిచి 2004లో టీ డీ పీ తరుపున, 2009 లో పిఆర్పీ తరపున జగ్గంపేట నుంచి పోటీ చేసి ఓడారు. 2014లో వైసీపీ నుంచి గెలిచినా? రెండేళ్లకే తిరిగి సైకిల్ ఎక్కేసారు. 2019లో పసుపు పార్టీ తరపున బరిలో ఉన్నా ఓటమి తప్పలేదు. రంపచోడవరంలో 2004 తర్వాత టీ డీ పీ జాడలేదు. ప్రస్తుతం ఇంఛార్జ్‌గా ఉన్న వంతల రాజేశ్వరిని కేడర్ పట్టించుకోవడం లేదట. ఇక్కడ ఎన్నిక ఎన్నికకు అభ్యర్థిని మార్చినా పార్టీకి కలిసిరావడం లేదనే టాక్ ఉంది. తునిలో యనమల బ్రదర్స్‌ను విజయం వరించడం లేదు. 2009లో యనమల రామకృష్ణుడు ఓడిపోగా.. 2014, 2019 ఎన్నికల్లో ఆయన సోదరుడు కృష్ణుడు ఓడిపోయారు.ఈ నాలుగు నియోజకవర్గాల్లో ప్రతి ఎన్నికల్లోను పల్లకిలు మోస్తున్నా.. ప్రయోజనం లేదని ఆవేదన చెందుతున్నారట తెలుగు తమ్ముళ్లు. పల్లకిలో కూర్చునే వారు వెళ్తున్నారు వస్తున్నారుగాని సైకిల్ అడ్రస్ ఉండటం లేదట. లీడర్లకి ఇచ్చిన విలువ క్యాడర్ ఇవ్వకపోవడమే అసలు సమస్య అనేది పార్టీలో వినిపించే మాట. ఈ మధ్యకాలంలో వలసలు కూడా అదే స్థాయిలో ఉంటున్నాయట. ఎన్నికల్లో గెలుపోటములు సహజమైనా.. మరీ ఇంత దారుణమా అనేది కొందరి ప్రశ్న. పార్టీ అధికారంలో ఉంటే.. పదవుల అనుభవించడానికి వచ్చే నేతలు కష్టకాలంలో కనిపించరని విమర్శిస్తున్నారు.ద్వితీయ శ్రేణి నాయకులు ఒక్కొక్కరిగా గయబ్ అయిపోతున్నారట. ఒకరిద్దరు పార్టీ వీరాభిమానులు అధిష్టానం దృష్టికి విషయాలను తీసుకుని వెళ్తే.. అన్ని తమకు తెలుసనే సమాధానం తప్ప మరో మాట ఉండటం లేదట. వచ్చే ఎన్నికలు కీలకంగా కావడంతో ఇప్పటి నుంచే రిపేర్లు మొదలు పెట్టకపోతే ఆ నాలుగుచోట్లా సైకిల్‌ను షెడ్డులో పెట్టాలని సెటైర్లు వేస్తున్నారట. మరి పార్టీ పెద్దలు ఏం చేస్తారో చూడాలి.

## చెత్త పన్నుపై గరం..గరం

విజయనగరం, ఆగస్టు 26, ఏపీలో మున్సిపల్ అధికారుల అత్యుత్సాహంతో మరోమారు ప్రభుత్వానికి విమర్శలు తప్పటం లేదు. ప్రజల ముక్కు పిండి మరీ చెత్తపన్నును వసూలు చేయాలని భావిస్తున్నారు మున్సిపల్ అధికారులు. ఈ క్రమంలోనే విజయనగరం జిల్లాలో చెత్త పన్నుకట్ట లేదనే కారణంతో ఇక్కడి అధికారులు, సిబ్బంది విచిత్రంగా ప్రవర్తించారు. ఏకంగా భౌతిక దాడులకు దిగుతూ..ఓ అపార్ట్‌మెంట్ ముందు.. మునిసిపల్ అధికారులు తమ సిబ్బందితో చెత్తను పోయించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపింది. ఘటన మొత్తం వీడియో తీసిన స్థానికులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.దాంతో వీడియో కాస్త వైరల్ అవుతోంది.విజయనగరం ఫూల్‌బాగ్ కాలనీలోని సాయి అమృత అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న వారు గత కొంతకాలంగా చెత్త పన్నుకట్టలేదు. దీంతో మున్సిపల్ సిబ్బంది చెత్త తీసుకెళ్లి అదే అపార్ట్‌మెంట్ గేటు ముందు వేశారు. దీన్ని చిత్రీకరించిన వ్యక్తి సెల్‌ఫోన్‌ను ధ్వంసం చేసి స్థానికులపై దాడికి పాల్పడ్డారు మున్సిపల్ సిబ్బంది. కేవలం చెత్త పన్ను కట్ట లేదనే వంకతో.. అపార్ట్‌మెంటు వాసులను భయభ్రాంతులకు గురి చేస్తూ.. చెత్తను అపార్ట్‌మెంటుకు వెళ్లే దారిలో కుమ్మరించారు.

# అక్కరకు వస్తున్న డ్రోన్లు

కడప, ఆగస్టు 26, మారుతున్న కాలానికి తోడు ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేసేలా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తోంది. ఎప్పటికప్పుడు వ్యవసాయంలో వస్తున్న నూతన విప్లవాత్మక మార్పులను రైతుల ముంగిటకు తెస్తూ అధిక దిగుడులకు కృషి చేస్తోంది. మరోవైపు రైతు భరోసా కేంద్రాలను పల్లె ముంగిటకు తెచ్చి ఎల్లప్పుడూ రైతులకు సలహాలు, సూచనలతోపాటు అవసరమైన సమస్యలు తీర్చేలా కొత్త ఒరవడి సృష్టించారు.ప్రస్తుతం వ్యవసాయ పద్ధతుల్లో సులువైన రీతులను కనుగొంటూ వ్యవసాయాన్ని పండుగ చేసేలా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన డ్రోన్లను రైతన్నలకు సబ్సిడీపై అందించి తోడ్పాటును ఇస్తున్నారు. కిసాన్ డ్రోన్లు పురుగు మందుల పిచికారీతోపాటు.. విత్తనాలు, ఎరువులు చల్లడం తదితర అనేక ఉపయోగాలు ఉన్నాయి. అన్నమయ్య జిల్లాలో 30 మండలాలు ఉన్నాయి. ఒక్కొక్క మండలానికి మూడు డ్రోన్లను అందించాలని వ్యవసాయశాఖ ప్రణాళిక రూపొందించింది. అందులో భాగంగా ఐదుగురు రైతులు గ్రూపుగా ఏర్పడి దరఖాస్తు చేసుకోవాలి. అందులో చదువుకున్న వారు (టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ) ఒకరు ఉండాలి. ఎందుకంటే డ్రోన్ ఆపరేట్ చేసేందుకు చదువుకున్న వ్యక్తికి నెల రోజులపాటు శిక్షణ ఉంటుంది. ఆపరేట్ చేసే విధానం నేర్పించడంతోపాటు ప్రత్యేకంగా కోర్సుకు సంబంధించి లైసెన్స్ సర్టిఫికెట్ అందించనున్నారు. 2022?23 సంవత్సరానికి సంబంధించి అన్నమయ్య జిల్లాలో మండలానికి మూడు చొప్పున 90 డ్రోన్లు అందించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. జిల్లాలో రైతన్నలకు డ్రోన్ల ద్వారా అనేక ప్రయోజనాలు అందనున్నాయి. ఎలాంటి విపత్కర పరిస్థితులు ఉన్నా ఆపరేట్ చేయడానికి అవకాశం ఉంటుంది. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీ చేయవచ్చు. అలాగే కూలీల అవసరం కూడా తగ్గిపోతుంది. ఎత్తుగా పెరిగే అరటి, చీనీ, జామ, నేరేడు, సపోట తదితర పంటలకు మరింత అనువుగా ఉంటుంది. వర్షం కురిసినా.. తేమ ఉన్నా.. డ్రోన్‌తో పిచికారీ చేయడంగానీ.. చెట్లకు స్ప్రే సత్తువ అందించడానికి డ్రోన్ ప్రయోజనకరంగా మారనుంది. ఇంకా విత్తనం చల్లేందుకు కూడా అవకాశం ఉంటుంది. జిల్లాకు కేటాయించిన డ్రోన్ యంత్రాల విషయంలో భారీగా సబ్సిడీ వర్తించనుంది. ఒక్కో డ్రోన్ విలువ దాదాపు రూ. 10 లక్షలుగా నిర్ణయించారు. అందులో 10 శాతం రైతుల వాటా చెల్లించాలి. మిగిలిన 90 శాతంలో 40 శాతం సబ్సిడీ వర్తిస్తుంది. అంటే రూ. 10 లక్షలు విలువజేసే డ్రోన్ యంత్రంపై రూ. 4 లక్షల వరకు సబ్సిడీ ఉంటుంది. అదే డిగ్రీ, డిప్లొమా (అగ్రికల్చర్) చదివిన వారికి 50 శాతం మేర రాయితీని కల్పించారు. జిల్లాలో మొత్తం 30 మండలాల్లో 400 ఆర్బీకేలు ఉండగా 236 ఆర్బీకేల పరిధిలో రైతులకు సబ్సిడీ ట్రాక్టర్లను అందించారు. అయితే పలు మండలాల్లోని 164 ఆర్బీకేల పరిధిలో సబ్సిడీపై అందించే ట్రాక్టర్లకు దరఖాస్తు చేసుకోలేదు. దీంతో ప్రభుత్వం రైతులకు మరో అవకాశం కల్పించింది. రూ. 15 లక్షల విలువైన ట్రాక్టర్‌తోపాటు పరికరాలు అందించనున్నారు. రైతు వాటా 10 శా తం పోను 40 శాతం సబ్సిడీ ఉంటుంది.జిల్లాలో రైతులు ఐదుగురు గ్రూపుగా ఏర్పడి ఆర్బీకేల పరిధిలో దరఖాస్తు చేసుకోవాలి. మండలానికి మూడు చొప్పున జిల్లాకు 90 వరకు అందించేందుకు అవకాశం ఉంది. ఈనెల 31వ తేదీలోగా ఆర్బీకేలలో సంప్రదించాలి. ఒక్కొక్క డ్రోన్ విలువ రూ. 10 లక్షలు కాగా ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తోంది. డీసీసీ బ్యాంకు ద్వారా డ్రోన్‌కు అందించే రుణాలను తిరిగి కంతుల రూపంలో చెల్లించాల్సి ఉంటుంది.

# 10 సంవత్సరాలు గా రక్షణ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు

## అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్

కడప గత 2013 ఆగస్ట్ 26 న విశ్వమాత సేవా మూర్తి మదర్ థెరిస్సా జన్మదినాన పదిమందికి సేవ చేయాలనే తలంపుతో పల్లెకొండు సంపత్ కుమార్ రక్షణ స్వచ్ఛంద సంస్థ స్థాపించారు తాను ప్రయివేట్ జూనియర్ కళాశాల లో పనిచేస్తున్నారు కళాశాల వారు ఇచ్చే జీతం తో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేకమంది ఆకలి తీరిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఆ సేవా కార్యక్రమాలు చూసి తర్వాత తన తండ్రి పల్లెకొండు ఏసురత్నం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, వారి మామ జలతోటి చంద్రపాల్,ప్రసాద్ బాబు లైఫ్ ఇన్సూరెన్స్ ఉద్యోగులు వారి చిన్ననా జగన్మోహన్ రావ్ సోసియల్ వెల్ఫేర్ వార్డెన్ , లు వారి జీతం.లో 5 శాతం రక్షణ కార్యక్రమంలకు ఇచ్చి ప్రోత్సాహం ఇచ్చారు. దానితో 2013 నుండి ఇప్పటి వరకు 10 సంవత్సరాలు పాటు రక్షణ స్వచ్ఛంద సంస్థ ద్వారా 8 సార్లు రక్తదాన శిబిరాలు 11 సార్లు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అనేకమండికి ఉచిత మందులు పంపిణీ చేశారు ఆపదలో ఉన్న వారికి తాను 19 సార్లు రక్త దానం చేయడమే కాకుండా అనేకమంది తో రక్త దానం చేయించి ఆపదలో ఉన్న గర్భిణీ స్త్రీలకు, అవసరం ఉన్న వారికి రక్తం అందించి సహాయ పడ్డారు అలాగే ప్రతి శుక్రవారం రోడ్ల పై నిరాశ్రయులకు యచకులకు భోజనం, అల్పాహారం పంపిణీ క్రమం తప్పకుండా చేసేవారు. అలాగే కడప నగరంలో ఉన్న అనాథ ఆశ్రమాలు, నిరాశ్రయుల వసతి గృహాలలో నాయకులు ప్రముఖులు కుటుంబ సభ్యుల జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ బట్టల పంపిణీ భోజనాల పంపిణీ చేపట్టేవారు. అలాగే ఆత్మహత్య లు నివారించేందుకు కడప జిల్లాలోని అన్ని డిగ్రీ ఇంటర్ కళాశాలలో ఆత్మహత్య ల నివారణ కర పత్రాల పంపిణీ చేసి అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఇప్పటికి 30 వేల కరపత్రాలు పంపిణీ చేసి అనేకమంది ని ఒత్తిడికి దూరం చేసి జీవితం పై భరోసా కల్పించారు.కరోన కష్ట కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ భోజనాల పంపిణీ, వేసవి కాలంలో చాలివేంద్రాల ఏర్పాట్లు, మజ్జిగ పంపిణీ, ప్రభుత్వ పథకాల పై, రక్త దానం పై అవగాహన కల్పిస్తూ నిరుపేదలకు వారి కాళ్లపై వారు నిలబడేలా కుట్టుమిషన్ లు తీయించి వారితో చిరు వ్యాపారులు ప్రారంభించారు .రక్షణ ఆధ్వర్యంలో ఇప్పటికి 4 రు పేద పిల్లలకు ప్రైవేట్ స్కూల్ లలో చదువులు చెప్పిస్తున్నారు పై కార్యక్రమాలకు ఎవరి వద్ద కూడా ఇప్పటి వరకు ఎటువంటి డోనేషన్ లు తీసుకోకుండా తాను తన కుటుంబసభ్యుల సహకారం తో ఒక వ్యవస్థ నే నడుపుతూ సమాజ సేవలో 10 సంవత్సరాలు ముందుకు సాగారు.ఈ సేవా కార్యక్రమాలలో తనకు తోడుకు తన మిత్రులు, విద్యార్థులు ఎంతో సహకారాన్ని అందిస్తున్నారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని సంపత్ కుమార్ తెలిపారు

# మైనార్టీ సంక్షేమానికి పెద్ద పీట



కడప రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మైనార్టీ సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 5196 మంది పాస్టర్లకు రూ. 2 కోట్ల, 59 లక్షల, 80 వేలు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు యస్ బి అంజాద్ బాషా అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో క్రిస్టియన్ మైనారిటీ కి సంబంధించి పాస్టర్లకు గౌరవ వేతనం రూ. 2 కోట్ల, 59 లక్షల, 80 వేలు మంజూరు చేయడం పట్ల జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సభ్యులు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ

## సియం వైఎస్ జగన్ చిత్ర పటానికి పాస్టర్ల పాలాభిషేకం

సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. అందుకు నిదర్శనంగా ప్రభుత్వ ఉత్తర్వు ఆర్.టి. నెం. 135, తేదీ 10-8-2022 ప్రకారం రూ. 2 కోట్ల, 78 లక్షల, 40 వేలు పాస్టర్ ల గౌరవ వేతనాన్ని నిధులు కేటాయించినట్లు తెలిపారు. అలాగే ఈ నిధులు 2022 ఆగస్టు మాసం నుండి 2023 మాసం వరకు 5196 మంది పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పాస్టర్ ల గౌరవ వేతనం కింద రూ. 2 కోట్ల, 59 లక్షల, 80 వేలు మంజూరు చేసి విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతాభివందనాలు తెలుపుతూ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి అంజాద్బాష కు క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమ సంఘం సభ్యులు ఇంత పెద్ద ఎత్తున పాస్టర్లకు గౌరవ వేతనం అందేదుకు కృషి చేసినందుకు కృతజ్ఞతాభివందనాలు తెలిపి, స్వీట్స్ ను తినిపించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మస్తాన్ వలీ, వైసిపి నాయకులు అహ్మద్ భాషా, ఇతర వైసీపీ నాయకులు, క్రిస్టియన్ మైనారిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గడప..గడపకూ సంక్షేమమే ధ్యేయం

## ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి

నంద్యాల గడప.. గడపకు సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయమని వైకాపా ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. గడప.. గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం 11 వార్డు శ్రీనివాస్ నగర్ లో ప్రారంభమైంది. ఇంటింటికీ పర్యటించి పథకాలపై కరపత్రాలను పంపణీ చేశారు. సమస్యలను అడిగి తెలుసుకొని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు . ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నీసా . మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. 11 వార్డు కౌన్సిలర్. యస్ మహమ్మద్ తామీమ్ . సచివాలయ సిబ్బంది వైయస్ ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిన్న చౌక్, అల్మాస్ పేటలను తనిఖీ చేసిన కమీషనర్

కడప కడప నగర పాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విజిట్ లో భాగంగా ఎన్జీవో కాలనీ, చిన్నచౌక్, భాగ్యనగర్ కాలనీ, అల్మాస్పేట ప్రాంతాలను తనిఖీ చేశారు.ఎన్జీవో కాలనీ చిన్న చౌక్ భాగ్యనగర్ కాలనీ నందు జరుగుతున్న మస్టర్ (మస్టర్) పాయింట్లను అకస్మాత్మిక తనిఖీ చేశారు.పారిశుద్ధ్య కార్మికులందరూ కూడా వారికి కేటాయించిన సమయానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత సానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం అల్మాస్పేట ప్రాంతంలో ఉందో తనిఖీ చేస్తూ ఇంటింటి చెత్త స్వీకరణలో కేటాయించిన క్లబ్ వాహనాల తో ఆ ప్రాంతము అంతయు కూడా స్వయంగా పరిశీలించి వారు ఏ విధముగా చెత్తను సేకరిస్తున్నారు పరిశీలించారు.అనంతరం అక్కడి ప్రజలతో మాట్లాడుతూ చెత్త ను వేయి సమయమునందు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ఏ విధంగా వేరు చేసుకోవాలో వారికి అవగాహన కల్పించారు.ఆ ప్రాంతం నందు ఫాగింగ్ మరియు స్ప్రేయింగ్ ఎప్పటికప్పుడు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, దోమల నివారణలో భాగంగాతీసుకోవాల్సిన నియమాలు, ప్రక్రియను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత మలేరియా విభాగపు సిబ్బంది వారికి ఆదేశాలు జారీ చేశారు.

# కొడాలి నాని దారెటు...



హైదరాబాద్ ఆగస్టు 26, (న్యూస్ పల్స్ )జూనియర్ ఎన్టీఆర్, మాజీ మంత్రి కొడాలి నానికి మధ్య సాన్నిహిత్యం ఉందన్న విషయం అందరికీ తెలిసిందే. గతంలో ఎన్టీఆర్ సినిమాలకు కూడా ఆయన ప్రొడ్యూస్ చేశారు. అయితే కొడాలి రాజకీయాల్లోకి రావడానికి ఎన్టీఆర్ హెల్ప్ చేశారని టాక్ ఉంది. టీడీపీ అధినేత చంద్రబాబును ఒప్పించి మరీ గుడివాడ అసెంబ్లీ టికెట్ ఇప్పించారని సమాచారం. అయితే చంద్రబాబుతో గొడవల కారణంగా నాని టీడీపీని వీడి వైసీపీలో చేరారు. ఆయన వైసీపీ గూటికి చేరడంలో ఎన్టీఆర్ హస్తం ఉందని రాజకీయ గుసగుసలు ఉన్నాయి.టీడీపీ రెబల్ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కూడా ఎన్టీఆర్‌కు సన్నిహితుడే. ఆయన కూడా నానిలాగే తెలుగుదేశం పార్టీకి రివర్స్ అయ్యి వైసీపీ పంచన చేరారు. అయితే ఎన్టీఆర్‌కు సన్నిహితంగా ఉండి కూడా వీరు చంద్రబాబును టార్గెట్ చేసి ఘాటు విమర్శలు చేస్తుంటారు. దీనిపై ఎన్టీఆర్ స్పందించక పోవడం టీడీపీ అభిమానుల్లో నిరాశను కలిగించే అంశమే. ఇటీవల చంద్రబాబు భార్య భువనేశ్వరిపై నానీ, వంశీ తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో ఎన్టీఆర్ వీరిపై స్పందించిన తీరు టీడీపీ అభిమానులకు బాధను కలిగించింది. స్వంత మేనత్తను దూషిస్తే ఇలాగేనా స్పందించేది అంటూ అభిమానుల నుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది.ప్రస్తుతం ఎన్టీఆర్ రాజకీయాలకు దూరంగా ఉంటున్నా ఏదో ఒక రూపంలో ఆయనపై రాజకీయ రంగు పులుముతూనే ఉన్నారు. బీజేపీ అగ్రనాయకుల్లో ఒకరైన అమిత్ షా.. జూనియర్‌ని కలవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఎన్టీఆర్ త్వరలోనే రాజకీయాల్లోకి రాబోతున్నారన్న గుసగుసలు మొదలయ్యాయి. అయితే ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే వంశీ, నానీ, ఆయనతో పాటు వస్తారా లేదా అన్నది డౌటే. అయితే గతంలో కొడాలి నాని జూనియర్ ఎన్టీఆర్ వస్తేనే తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. దీన్ని బట్టి చూస్తే నాని కూడా ఎన్టీఆర్ రావాలని కోరుతున్నట్లుగా ఉంది. వంశీ కూడా ఎన్టీఆర్‌పై ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. వైసీపీ నానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి మంత్రిని కూడా చేసింది. అందుకే తాను పార్టీ మారే ప్రసక్తే లేదని గతంలో కొడాలి తేల్చిచెప్పారు. అయితే రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. ఎన్టీఆర్ మాత్రం రాజకీయాల్లోకి వస్తే నాని తప్పకుండా ఎన్టీఆర్‌కు సపోర్ట్ చేస్తారని, వారిద్దరి మధ్య బంధం అలాంటిదంటూ ఎన్టీఆర్ అభిమానులు వాదిస్తున్నారు.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

ఓర్వకల్లు ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం గోరంగా విఫలమైందని పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ అన్నారు. గుట్టపాడు గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరుతూ ఓర్వకల్లులోని తహసీలార్ కార్యాలయం ఎదురుగా ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల వేదిక ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షను టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవ చరిత, మల్లెల రాజశేఖర్, రామకృష్ణ, శ్రీరాములు, మోహన్ రెడ్డి, మాట్లాడుతూ పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇల్లు నిర్మించాలని గ్రామభివృద్ధి జయరాజ్, ఇస్మార్ట్ స్టిల్ ప్లాంట్ యజమాన్యం ద్వారా రూ 20 కోట్లు, పరిశ్రమలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం కల్పించాలని డిమాండ్ చేశారు. జయరాజ్ ఇస్మార్ట్ స్టీల్ ప్లాంట్ లో జరుగుతున్న ఓపెన్ బ్లాస్టింగ్ వల్ల చాలా ఇల్లు దెబ్బతిన్న పరిహారం ఇవ్వలేదన్నారు. నేటికీ ఒక్కరికి కూడా ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. ఓర్వకల్లు మండలంలోని ఎకరా రూ కోటి నుంచి రూ రెండు కోట్లు పలుకుతుంటే ఏపీఐఐసీలో ఎకరాకు రూ 18 లక్షలు మాత్రమే పరిహారం ఇవ్వడం దారుణంన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలన్నారు. అదేవిధంగా భూములు కోల్పోయిన రైతులకు వ్యవసాయ కూలీలకు పునరవాసం కింద ఇంటికి రూ 20 లక్షలు ఇవ్వాలన్నారు. బోరు బావులకు ప్రత్యేకంగా నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో ప్రభుత్వ భూములు విచ్చలవిడిగా కొల్లగొడుతున్నారని. బనగానపల్లెకు చెందిన ఓవైసీపీ నాయకుడు నన్నూరు గ్రామ జగనన్న కాలనీ పక్కల 1192 సర్వే నంబర్లు 10 ఎకరాలు ఆక్రమించుకున్నారని వారి విలువ రూ.5 కోట్లు, ఉంటుందని. వాటిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ ఉప్పలపాడు సర్పంచ్ అయ్యా స్వామి ఫార్వర్డ్ బ్లాక్ నేత రాజు నాయుడు, బిసి విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శి రామకృష్ణ ఆర్ వి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు విక్రం ప్రజా సంఘాల నాయకులుదీక్షకు మద్దతు తెలిపారు. దీక్ష విరమణ అనంతరం తహసిల్దార్ శివప్రసాద్ రెడ్డి,కి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, జనార్దన్ రెడ్డి ,శ్రీనివాసరెడ్డి, మల్లీ రెడ్డి ,స్వామి రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పుల్లయ్య ,గుట్టపాడు ఉపసర్పంచ్, మహబూబ్ బాషా, మైబు, లక్ష్మణ్ ,రాము, గోవిందు, సుధాకర్ ,మహబూబ్ బాషా, అల్లా బాబు, అబ్దుల్లా, రజాక్, పుల్లారెడ్డి పాల్గొన్నారు

# పరిశుభ్రంగా లేకుంటే హోటల్స్ పై చర్యలు తప్పవు

## కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్

కడప కడప నగరంలోని పలు హోటల్స్ పై కడప నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. పరిశుభ్రత పాటించని హోటళ్లపై జరిమానా విధించారు. హోటళ్లలో ఆహారం తయారు చేసే వంటగదుల్లో పరిశుభ్రత పాటించనందువల్ల నోటీసులు ఇచ్చి, జరిమానా విధించారు. గురువారం కడప నగరంలోని కృష్ణ కూడలిలోని షాహి దర్బార్ హోటల్, ఆర్ఎస్ రోడ్డు లోని మంత్ర హోటల్, ఆంధ్ర స్పైస్ హోటళ్ళపై కమిషనర్ తనిఖీలు నిర్వహించారు. ఐదు రోజుల క్రితం నిల్వ ఉంచిన చికెన్ మాంసాన్ని కస్టమర్లకు సర్వ్ చేస్తున్న మంత్ర హోటల్ కు రూ. 50 వేలు, వంట రూమ్ పరిశుభ్రంగా ఉంచుకొని కారణంగా ఆంధ్ర స్పైస్ హోటల్ కు రూ. 50 వేలు, వండిన ఆహార పదార్థాల పైన మూతులు సరిగా ఉంచని కారణంగా షాహి దర్బార్ హోటల్ కు రూ 15,000 జరిమానాలు విధించారు. హోటల్స్ లో వండిన ఆహార పదార్థాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ పేర్కొన్నారు. నగరంలోని ప్రతి హోటల్స్ లో వంట గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కస్టమర్లకు నాణ్యతతో కూడిన పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని చెప్పారు. లేనియెడల చర్యలు తప్పవని హెచ్చరించారు

# సేవకు ప్రతి రూపం అమ్మ, మదర్ తెరిసా

కడప సేవ అంటేనే, మదర్ తెరిసా మదిలో మెదులుతుంది అని, ఆమె స్ఫూర్తితోనే శుక్రవారం అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి, పేదవారికి సహాయం చేస్తున్నాయని, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మడగలం ప్రసాద్ అన్నారు.మదర్ తెరిసా జయంతి సందర్భంగా, తెరిసా సర్కిల్ లోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ,మనుషులు చీదరించుకునే భయంకరమైన అంటురోగాలు ఉన్న వ్యక్తులను, ఆమె చేరాతీసి అక్కున చేర్చుకుని, వారి గాయాలకు మందు పూసి బాగా చేసినా మానవత్వం ఉన్న మనిషి, మదర్ తెరిసా అని ఆయన తెలియజేశారు. ఎక్కడో దేశం కాని దేశంలో పుట్టి, మన దేశంలోని కలకత్తా ప్రాంతంలో కుష్టు రోగులకు, అనాథలకు ఆమె ఎనలేని సేవలు చేయడం ద్వారా, ఆమె సేవ స్ఫూర్తితో ఈరోజు ప్రపంచమంతా ఆమె పేరుతో, ఆమె స్ఫూర్తితో స్వచ్ఛంద సేవా సంస్థలు వ్యాపించడానికి కారకురాలు అయ్యారని ఆయన అన్నారు. ధనవంతుడన్న వారు ఎవరు సుఖ పడినట్లు చరిత్రలో వినినది లేదు కనుక ఉన్నవారు కొద్దోగొప్పో లేని వారికి సహాయం చేయుటకు ముందుకు రావాలని,డబ్బు లేనివారు ఎప్పటికీ పేదవారు కారని, సేవా గుణం లేని వాడే నిజమైన పేదవారని మదర్ తెరిసా స్ఫూర్తితో, ప్రతి వారు సేవా గుణం కలిగి ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి మద్దూరి మోహన్, సభ్యులు రమేష్, రవి పాల్గొన్నారు

# గొర్రెల పథకం కి డీడీలు తీయండి

## పశు వైద్యాధికారి దుర్గాప్రసాద్ రెడ్డి

కమాన్ పూర్ ప్రభుత్వ గొర్రెల పథకానికి ప్రతి లబ్ధిదారుడు డీడీలు తీయాలని రామగిరి మండల పశు వైద్యాధికారి డాక్టర్ యారవ దుర్గా ప్రసాద్ రెడ్డి కోరారు.శుక్రవారం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అవగాహన సదస్సు జరిగింది. జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ లాటరీ తీయగా, రామగిరి మండలంలో 12 సొసైటీలు ఉండగా, మొదట రత్నాపూర్ గ్రామం ఎంపికైందని తెలిపారు. రత్నాపూర్ లో మొదటి విడతలో 55 మందికి గొర్రెలు ఇవ్వడం గతంలో పూర్తి అయిందని తెలిపారు. రెండో విడతలో 77 మంది లబ్ధిదారులు ఉన్నారని, వీరికి 20 గొర్రెలు, ఒక పొట్టేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దీనికిగాను ప్రతి లబ్ధిదారుడు రూ. 43,750/- లు డిడి రూపంలో చెల్లించలని కోరారు. ఏవైనా అనుమానాలు ఉంటే సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో సెక్రటరీ పెండ్లి రమ్య, తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు బాద్రపు ప్రశాంత్ రావు, గుమ్మడి ప్రసాద్, బాద్రపు కృష్ణ, రత్నాపూర్ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల రాజయ్య, సందవేన కుమార్, మండల శంకర్, మేకల వెంకటేష్, జక్కుల శ్రీనివాస్, ఈరవేన శ్రీనివాస్, మెడకొండ మధుకర్, మెడగొండ కొమురయ్య, గంగుల పోశాలు,

# ఘనంగా ఎంపీ అరవింద్ జన్మదిన వేడుకలు

కోరుట్ల నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా ఆయన చేసే సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కల్లూరు రోడ్డులోనో దుర్గామాత దేవాలయంలో ప్రత్యేక పూజలు అర్చన నిర్వహించి ధర్మపురి అరవింద్ ఆయురారోగ్యాలతో ఉండాలని నిస్వార్థంగా సేవ చేస్తూ, ఉన్నత స్థాయికి వెళ్లాలని దేవుని వేడుకున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..అలాగే పట్టణ శివారులోని వలస కూలీలు , నిరుపేదలతో కలిసి బీజేపీ నాయకులు సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ,కార్యకర్తలు, జిల్లా నాయకులు, కౌన్సిలర్లు సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీనిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ మెట్ పెల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేశ్ అధ్యక్షతన బీజేపీ కోరుట్ల నియోజకవర్గ యువ నాయకులు సురభి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం మెట్ పెల్లి పట్టణంలోని 14 వ వార్డు సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 300 విద్యార్థిని ,విద్యార్థులకు నోట్ బుక్స్ సురభి నవీన్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెల నవీన్, కౌన్సిలర్ మరి పోచయ్య, జిల్లా నాయకులు చెట్లపెల్లి సుకెందర్ గౌడ్, యాదగిరి బాబు,తోకల గంగా నర్సయ్య ,బండారి రమేష్, మద్దెల లావణ్య, పీసరి నర్సయ్య, దేవరకొండ మనోజ్ , బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సుంకేటి విజయ్ ,జిల్లా అధికార ప్రతినిధి బోడ్ల నరేష్తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

కడప వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రిలే నిరాహార దీక్షలు కడప కలెక్టర్ ఆఫీస్ వద్ద 26 ,27 రెండు రోజుల పాటు జరప తలపెట్టారు ఇందులో భాగంగా శుక్రవారం మొదటి రోజు దీక్ష ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 95 వేల మందికి పింఛన్లు తొలగించడం జరిగిందన్నారు వెంటనే వాటిని కొనసాగించాలని డిమాండ్ చేశారు తొలగించిన పెంఛన్ లను పునరుద్ధరించి వికలాంగులకు ఆరువేలు పింఛను ఇవ్వాలని కోరారు వికలాంగులకు వాహనాలు వెంటనే మంజూరు చేయాలని పేర్కొన్నారు వికలాంగులకు రోస్టర్ పాయింట్ పద్దతిన టాప్ టెన్ లో పెట్టాలని చెప్పారు 2016 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు వికలాంగులకు పెళ్లి కానుక వెంటనే అమలు చేయాలని, జగనన్న కాలనీల్లో వికలాంగులకు ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు ఇళ్ళను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు వికలాంగులకు అసెంబ్లీ సమావేశాల్లో రెండు వందల కోట్లు బడ్జెట్ కేటాయించాలని, బ్లాక్ లాగ్ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని కోరారు వికలాంగులకు లోన్స్ మంజూరు చేయాలన్నారు వికలాంగులకు సంబంధించిన 33 డిమాండ్లపై కడప కలెక్టర్ ఆఫీస్ నందు న రిలే దీక్షలు జరుగుతున్నాయని చెప్పారు దీనికి తాను ముఖ్యఅతిథిగా పాల్గొని దీక్ష చేయడం జరిగిందన్నారు

# కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్న ఏజెన్సీలు, అధికారులు



కర్నూలు :కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల,ఐ హాస్పిటల్, మెడికల్ కాలేజీ,మెడికల్ హాస్టల్,నర్సింగ్ కాలేజీ, నర్సింగ్ హాస్టల్ లలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు,సెక్యూరిటీ గార్డ్స్,పెస్ట్ కంట్రోల్ వర్కర్స్ వీరందరిని,సమన్వయంతో పని చేయించడానికి సూపర్వైజర్స్ అందరూ పని చేస్తున్నారు.ఏజెన్సీలు అగ్రిమెంట్ అమలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ డిఎంఈ రాఘవేంద్ర రావుకి సీఐటీయూ ఓల్డ్ సిటీ సెక్రెటరీ విజయ్,మైమూద్, కుమార్ లు శుక్రవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.సిఐటియు ఓల్డ్ సిటీ సెక్రెటరీ విజయ్, డిఎంఈ ఆంధ్ర ప్రదేశ్ రాఘవేంద్ర రావుకి విషయం వివరిస్తూ అగ్రిమెంట్ లో ఉన్న జీఓల ప్రకారం సరైన జీతాలు ఇవ్వకుండా కార్మికులను మోసం చేసి,కడుపు కొడుతున్నారని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అగ్రిమెంట్ లో ఉన్న జీఓ నెంబర్ 549 ప్రకారం రూ.16 వేలు జీతం,ఈఎస్ఐ, ఈ పీఎఫ్ ఇంప్లిమెంట్ చేయాలని ఉన్నా అమలు చేయడం లేదని,హాజరు పట్టికలోనే మోసం జరుగుతుందని చెప్పారు. ఐడెంటి కార్డు,వర్క్ మెటీరియల్,సేఫ్టీ మెటీరియల్ సక్రమంగా ఇవ్వడం లేదని అన్నారు.అ కారణంగా చాలామంది కార్మికులను డ్యూటీ నుండి తొలగించారని ఆయనకు తెలిపారు.సెక్యూరిటీ గార్డ్స్ సేవల అగ్రిమెంట్ దక్కించుకున్న ఎక్స్

**కార్మిక చట్టాలు మాకు వర్తించవా?**

**అని దీనంగా ప్రశ్నిస్తున్న కార్మికులు**

**అగ్రిమెంట్ అమలు చేయని ఏజెన్సీలు, అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ డిమాండ్**

పర్ట్ ఏజెన్సీ యాజమాన్యం జీఓ నెంబర్ 43 ప్రకారము జీతాలు అమలు చేస్తామని,ఆరు నెలలకు ఒకసారి విడిఏ పెంచుతామని చెప్పి అమలు చేయకుండా సెక్యూరిటీ గార్డ్స్ ను, సెక్యూరిటీ సూపర్వైజర్ లను మోసం చేస్తున్నారని తెలిపారు.పెస్ట్ కంట్రోల్ వర్కర్స్ అగ్రిమెంట్ దక్కించుకున్న సాయి గ్రూపు ఏజెన్సీ వారు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో పనిచేసే పెస్ట్ కంట్రోల్ వర్కర్స్ కు ఇప్పటివరకు డే ఆఫ్ లు అమలు చేయడం లేదని,అలాగే మెడికల్ కాలేజీ,మెడికల్ హాస్టల్, నర్సింగ్ కాలేజీ,నర్సింగ్ హాస్టల్ లలో సాయి గ్రూపు ఏజెన్సీ అగ్రిమెంట్ తక్కువగా తీసుకున్నామని,20 రోజులకు మాత్రమే పని ఇస్తున్నారన్నారు.మిగిలిన 10 రోజులు పనిఎందుకు ఇవ్వడం లేదని అడిగితే పని నుండి తొలగిస్తామని వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపారు.ఈ ఏజెన్సీల అక్రమాలు,అరాచకాలను చాలాసార్లు ప్రభుత్వ సర్వజన వైద్యశాల,ఐ హాస్పిటల్,మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ల అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఏజెన్సీలు ఇచ్చే మామూళ్ల మత్తులో ఉండి పరిపాలనా వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్నారని,ఈఎస్ఐ, ఈపిఎఫ్ లు చెల్లించకున్న బిల్లును పాస్ చేస్తున్నారని, ఆయనకు తెలియజేశారు. అగ్రిమెంట్ ప్రకారం జీఓలను అమలు చేసి కార్మిక సమస్యలను పరిష్కరించకపోతే కార్మికులను,ప్రజలను ఐక్యం చేసి,పోరాటం చేయవలసి వస్తుందని ఆయనకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా జయంతి వేడకలను ఘనంగా గ్రీటింగ్ హాండ్స్ ఫౌండేషన్ అద్వర్యంలో నిర్వహించారు

ఎమ్మిగనూరు --ఎమ్మిగనూరు పట్టణంలోని భవిత కేంద్రం నందు గ్రీటింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మదర్ తెరిసా 112వ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమం ఉద్దేశించి గ్రీటింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ మదర్ థెరిసా సేవలను కొనియాడారు ఆకలిగా ఉన్నవారికి దిగంబరులకు నిరాశ్రయులకు కుష్టి వ్యాధిగ్రస్తులకు విసర్జింపబడిన వారికి సమాజానికి భారమైన వారికి అందులోకు శరణార్థులకు వృద్ధులకు మధ్యపానం వ్యాధిగ్రస్తులకు నిరాశ్రయులకు కరువు బాధితులకు సహాయం చేస్తూ సెయింట్ మదర్ థెరీసా కలకత్తా నగరంలోని కాళీఘాట్ ధర్మశాలను నిర్మల్ హృదయ్ ఆశ్రమం స్థాపించి అనేకులకు సేవ చేయడం ప్రారంభించింది భారతదేశంలో మాత్రమే కాక ప్రపంచంలోనే 120 దేశాలలో ఈమె సేవా కార్యక్రమాలకు గాను ప్రపంచం శాంతి నోబెల్ బహుమతిని మదర్ థెరీసా కు బహుకరించటం భారత అత్యున్నత బిరుదైన భారతరత్నను ఆమె సేవలు గాను భారత ప్రభుత్వం బహుకరించిందే ఇలాంటి అత్యున్నతమైన విలువలు కలిగిన వ్యక్తులే నేటి యువతకు మార్గదర్శకమని మదర్ థెరీసా సేవలను కొనియాడటం జరిగింది

# ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డికి మతి భ్రమించింది



ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డికి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని బిజెపి జిల్లా అధ్యక్షులు పోలంకి రామస్వామి, రాష్ట్ర కమ శిక్షణా సంఘం కమిటీ కోకన్వీనర్ కపిలేశ్వర్యలు విమర్శించారు. శుక్రవారం జిల్లా బిజెపి కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గురువారం ఎమ్మిగనూరు లో జరిగిన చేనేత నేస్తం ప్రభుత్వ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వంపై చేసిన విమర్శలకు ఘాటుగా ప్రతిస్పందించారు. రామస్వామి కామెంట్స్దేశంలో అభివృద్ధి సంక్షేమపథకాలతో పాలన నడిస్తుంది.అధికార కార్యక్రమంలో ఎమ్మెల్యే వాఖ్యలు సహేతుక కాదుఎమ్మెల్యే వాఖ్యలను నిలువరించాల్సిన జిల్లా కలెక్టర్ మౌనం వహించడం సమంజసం కాదు.× ఆయన ఐఏఎస్ లా కాక అయ్యా ఎస్ లా వ్యవహరించాడు.రాష్ట్రానికి కేంద్రం ఏమిచ్చిందో చర్చకు ఎమ్మెల్యే సిద్దమాఎమ్మెల్యే స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలిఎమ్మిగనూరుకు కేంద్రం అమృత్ పథకం ద్వారా నిధులిస్తే అతీగతి లేదు.హత్యారాజకీయాలకు, ఇసుక, మద్యం మాఫీయా కేరాఫ్ అడ్రస్ చెన్నకేశవ రెడ్డి69 లాంటీ మత ఉన్మాద శక్తులను పెంచి పోషించింది చెన్నకేశవరెడ్డే ఓటు బ్యాంకు కోసం మతరాజకీయాలు చేసేది ఎమ్మెల్యేనేఇంకోక సారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే వెండలు వంచుతాంరాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది వైసిపి ప్రభుత్వమేరాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో సింగభాగం కేంద్రం నిధులతో నడిచేవేబిజెపిది అభివృద్ధి నినాదంకపిలేశ్వరయ్య కామెంట్స్చెన్నకేశవరెడ్డికి వృద్ధ్యాపంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారుచెన్నకేశవ రెడ్డి వైసిపి కి రాజీనామ చేసి టిఆర్ఎస్ లో చేరాలి.మోదీని ఎదిరించే దమ్ము కేసిఆర్ కే ఉంది అంటున్నాడంటే మీకు మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డికి లేదని ఒప్పుకున్నట్లేనా..?ఎమ్మిగనూరు లో మతకలహాలకు ఎమ్మెల్యేనే కారణందమ్ముంటే ఆయన నియోజకవర్గ అభివృద్ధి పై శ్వేతపత్రం విడుదల చేయాలి.నియోజక వర్గ అభివృద్ధిని పట్టించుకోని ఎమ్మెల్యే కేంద్రాన్ని విమర్శించడం సిగ్గుచేటు.మీకు సమాధానం చెప్పడానికి బిజెపి సిద్ధంనియోజకవర్గలో సమస్యలపై త్వరలో ధర్నాబిజెపి నాయకుడు రాఘవేంద్ర కామెంట్స్ఏదో విమర్శలు చేయాలని చేయడం సమంజసం కాదురాష్ట్రంలో ప్రత్యామ్నాయం బిజెపినేదేశంలో అభివృద్ధి ఎన్నడు లేనంతగా జరుగుతుంది.

# ఉద్యోగాల కల్పనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



కర్నూలు :కర్నూల్ నగరంలోని స్థానిక జిల్లా పరిషత్ ఆవరణలో ఎంపీపీ హాల్ నందు పారిశ్రామిక అభివృద్ధి ఉపాధి అవకాశాలు ప్రభుత్వాలు అనే అంశంపై డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా నగేష్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు శాసనమండలి సభ్యులు,లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్,డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు కె.ఎస్ లక్ష్మణరావు,గ్యాస్ట్రో ఎంట్రాలజీ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ పారిశ్రామిక అభివృద్ధితోనే ఉద్యోగాల కల్పన జరుగుతుందని తెలిపారు. గత 75 సంవత్సరాల అనుభవాన్ని పరిశీలిస్తే హైదరాబాదు, విశాఖపట్నం, మద్రాస్ లాంటి ప్రాంతాలలో అనేక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు,విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ,బీహెచ్ఈఎల్, ఎల్ఐసి,రైల్వే,ఎన్ఎండిసి లాంటి సంస్థలు ప్రవేశపెట్టడం వల్ల భారీగా ఉద్యోగాలు కల్పించబడ్డాయని అన్నారు.ప్రస్తుతం దేశంలో పారిశ్రామిక అభివృద్ధి కొంటుపడిందని ఆరోపించారు.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోవడం వల్ల హైదరాబాదు లాంటి ప్రాంతంలో ఎక్కువ పరిశ్రమలు ఉండిపోవడంతో

**-ఉపాధి అవకాశాలు-ప్రభుత్వాలుఅనే అంశంపై సదస్సులో కె.ఎస్ లక్ష్మణరావు**

ఆంధ్రప్రదేశ్ లో కడప ఉక్కుకోస్తా ప్రాంతంలో పోర్టుల అభివృద్ధి కర్నూలు నగరంలో హైకోర్టు,కృష్ణా జలాల బోర్డు,రైల్వే వ్యాగన్ నిర్మాణం,రైల్వే జోన్, వెనకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ,కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటిదాకా నెరవేర్చకపోవడం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వకపోవడంతో పారిశ్రామిక అభివృద్ధి జరగలేదని అన్నారు.దీంతో యువతకు ఉపాధి అవకాశాలు లేక తీవ్రమైన నిరాశలో ఉన్నారని తెలిపారు.నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని, 2014 ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పటివరకు రెండు లక్షల ఉద్యోగాలు కూడా కల్పించలేదని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల 1,12, 509 కంపెనీలు మూతబడి 6 కోట్ల మంది ఉన్న ఉపాధిని కోల్పోయారని తెలిపారు. అలాగే రాష్ట్రంలో కేంద్రంలోడివైఎఫ్ఐ, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు తీవ్రంగా కృషి చేశారని పేర్కొన్నారు.తక్షణమే పారిశ్రామిక అభివృద్ధి వైపు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని,అలాగే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.15వ డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభల్లో పారిశ్రామిక అభివృద్ధి యువతకు ఉన్న సంబంధాలు కాళీ పోస్టుల భర్తీ యూత్ పరిస్థితి చదువుకి తగ్గ ఉద్యోగం కోసం కులంకుశంగా చర్చించి యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు.డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రామన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ కేలండర్ ఖాళీగా ఉన్న 2.36 లక్షలు ఉద్యోగాలకు ముఖ్యంగా డీఎస్సీ,ఎస్సై,కానిస్టేబుల్, గ్రూప్స్,కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఆర్ఆర్ బి,ఎల్ఐసి తదితర సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.

# అనస్థిషియా టెక్నీషియన్ పోస్టులు భర్తీ చేయాలి

**రెడ్డిపోగు వినోద్అనస్థిషియా టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు**



కర్నూలు :కర్నూలు జిల్లాలో అనస్థిషియా టెక్నీషియన్ పోస్టులు భర్తీ చేయాలని అనస్థిషియా టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు వినోద్,వినోద్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ దినేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రేణుక దేవి,విజయ్, దేవేంద్రలు డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అనస్థిషియా టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులతో కలిసి ధర్నా చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు రెడ్డిపోగు వినోద్, మాట్లాడారు.రాష్ట్రంలో 10జిల్లాలకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేసి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో అనస్థిషియా టెక్నీషియన్ ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం బాధాకరం అన్నారు. కరోనాలో ఫ్రంట్ లైన్ వారియర్స్ గా 70మందిని కేటాయించి విధులు నిర్వహించడం జరిగిందన్నారు.కానీ ప్రస్తుతం వారిని 2021 విధులు తొలగించి,రోడ్డు పాలు చేయడం సరైంది కాదన్నారు.కనుక జిల్లా అధికారులు స్పందించి ప్రస్తుతం విడుదల చేసిన నోటిఫికేషన్ లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా అధికారులు తక్షణమే రివైస్ నోటిఫికేషన్ ద్వారా 30 పోస్టులు వచ్చేలా చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అనస్తీసియా టెక్నీషియన్స్ అసోసియేషన్ నాయకులు వినోద్ కుమార్,దినేష్ వైస్ ప్రెసిడెంట్ రేణుక దేవి, దేవేంద్ర,రాకేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగ్ బ్రహ్మాస్త్ర కి కమిట్ అవ్వడానికి కారణం..!

బాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న బ్రహ్మాస్త్ర పార్ట్ 1 శివ సినిమా సెప్టెంబర్ 9వ తారీకున ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఈ సినిమా ను సౌత్ భాషల్లో టాలీవుడ్ జక్కన్న రాజమౌళి సమర్పిస్తున్న నేపథ్యంలో అక్కడనే కాకుండా ఇక్కడ కూడా భారీ ఎత్తున అంచనాలున్న



విషయం తెల్సిందే. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్ జోరు పెంచారు.బ్రహ్మాస్త్ర సినిమా విడుదల నేపథ్యంలో తాజాగా చెన్నై లో భారీ ప్రెస్ మీట్ ను నిర్వహించారు. చిత్ర యూనిట్ సభ్యులు మరియు సమర్పకుడు అయిన రాజమౌళి ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నాడు.రాజమౌళి ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు రజినీకాంత్ తో సినిమా చేయాలని ఉందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేయగా నాగార్జున మాట్లాడుతూ ఈ సినిమాను కమిట్ అవ్వడంకు కారణం ను తెలియజేశాడు.ఈ సినిమా కథ భారతీయ పురాణ ఇతిహాసాల నేపథ్యంలో సాగుతుంది కనుక కథ విన్న వెంటనే ఓకే చెప్పాను అన్నాడు. నాగార్జున ఈ సినిమాలో అత్యంత కీలక పాత్రలో కనిపించబోతున్నట్లుగా సినిమా ట్రైలర్ మరియు ప్రమోషనల్ వీడియోలు చూస్తూ ఉంటే అర్థం అవుతుంది. దర్శకుడు అయాన్ కథను తయారు చేసిన విధానం నచ్చిందని నాగార్జున అన్నాడు.రణబీర్ కపూర్ హీరోగా నటించిన ఈ సినిమా లో ఆలియా భట్ హీరోయిన్ గా నటించిన విషయం తెల్సిందే. అమితాబచ్చన్ మరియు ప్రముఖ నటీ నటులు ఈ సినిమాలో కనిపించబోతున్నారు. పార్ట్ 1 వచ్చే నెలలో విడుదల అయిన వెంటనే పార్ట్ 2 కి సంబంధించిన విడుదల తేదీ విషయంలో స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. సౌత్ లో బ్రహ్మాస్త్ర సాధించబోతున్న వసూళ్లపై అందరి దృష్టి ఉంది.


# ఫైటర్ ని 'లైగర్' గా మార్చారట!

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా అనన్య పాండే హీరోయిన్ గా రూపొందిన లైగర్ సినిమా మరి కొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ ఈ సినిమా ను స్వీయ దర్శకత్వంలో నిర్మించాడు.ఛార్మీ మరియు కరణ్ జోహార్ లు ఈ సినిమాకు నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా కోసం గత నెల రోజులుగా విపరీతంగా ప్రమోషన్ కార్యక్రమాలు చేస్తూ పలు ఇంట్రెస్టింగ్ విషయాలను



చెబుతూ ఉన్నారు.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దర్శకుడు పూరి జగన్నాథ్ మరియు ఇతర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఆ సమయంలో చిత్ర యూనిట్ సభ్యులు సినిమా టైటిల్ గురించి స్పందించారు. సినిమా కు మొదట లైగర్ అని కాకుండా ఫైటర్ అనే టైటిల్ ను అనుకున్నారట. సినిమా లో హీరో ఫైటర్ కనుక టైటిల్ బాగా యాప్ట్ అవుతుందని భావించారు. మొదట పూరి కూడా టైటిల్ కి ఓకే చెప్పాడు.ఆ తర్వాత సినిమా టైటిల్ ను యూనిక్ గా ఉంటే బాగుంటుందని దర్శకుడు పూరి ఆలోచనలో పడ్డాడట. ఆ సమయంలోనే వారికి లైగర్ అనే టైటిల్ ఆలోచన వచ్చిందట. అయితే లైగర్ అంటే ప్రేక్షకులకు అర్థం అవుతుందా లేదా అని భావించి సింహం మరియు పులి బొమ్మలను ఫస్ట్ పోస్టర్ లో పెట్టాడట. ఆ తర్వాత తక్కువ సమయంకే ప్రేక్షకులకు లైగర్ అంటే ఏంటీ అనేది అర్థం అయ్యింది.ఆ తర్వాత ఎప్పుడు కూడా లైగర్ అంటే ఏంటీ అనే ప్రశ్న ప్రేక్షకుల్లో రాలేదు. సినిమా చూసిన తర్వాత లైగర్ అంటే ఏంటి అనేది పూర్తిగా అర్థం అవుతుంది అంటూ యూనిట్ సభ్యులు చెప్పుకొచ్చారు. ఫైటర్ గా కంటే లైగర్ గానే సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయ్యింది. టైటిల్ వల్ల కూడా సినిమా కు అదనపు ఆకర్షణ వచ్చిందని ఇండస్ట్రీ వర్గాల వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# 'ఇండియన్ 2' ఇప్పటికైనా ముందుకు సాగేనా?




యూనివర్సల్ స్టార్ కమల్ హసన్ నటించిన 'ఇండియన్' 1996లో విడుదలై సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసందే. కమల్ - శంకర్ ల తొలి కాంబినేషన్ లో రూపొందిన ఈ మూవీ తమిళ తెలుగు భాషల్లో ఊహించని విధంగా రికార్డులు సృష్టించింది. మళ్లీ ఇన్నేళ్ల విరామం తరువాత ఈ మూవీకి శంకర్ 'ఇండియన్ 2' పేరుతో సీక్వెల్ చేస్తున్నారు. అదే సేనాపతి పాత్రతో మరో సారి మ్యాజిక్ చేయాలని ప్లాన్ చేశాడు.లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ పై అత్యంత భారీ స్థాయిలో ఈ మూవీని ప్లాన్ చేశారు. కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా సిద్దార్థ్ రకుల్ ప్రీత్ సింగ్ కీలక పాత్రల్లో షూటింగ్ ప్రారంభించారు. అయితే కమల్ కాజల్ లపై కీలక ఘట్టాన్ని చిత్రీకరిస్తున్న సమయంలో ప్రమాద వశాత్తు క్రేన్ విరిగి పడటంతో యూనిట్ సభ్యులు నలుగురు మృతి చెందారు. ఈ సంఘటన కారణంగా లైకా ప్రొడక్షన్స్ కి దర్శకుడు శంకర్ కి మధ్య మనస్పర్థలు తలెత్తాయి.ంతో ఈ మూవీ షూటింగ్ ని అర్థాంతరంగా ఆపేశారు. మధ్యలో శంకర్ హీరో రామ్ చరణ్ ప్రాజెక్ట్ ని ప్రారంభించడంతో లైకా వర్గాలు శంకర్ పై కోర్టుకు వెళ్లాయి. దీంతో వివాదం మరింతగా ముదిరి సినిమా ఇక పట్టాలెక్కడం కష్టమే అనే వార్తలు వినిపించాయి.ఇదిలా వుంటే రీసెంట్ గా కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచి బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కమల్ చొరవ తీసుకుని 'విక్రమ్'ని చెన్నైలో డిస్ట్రిబ్యూట్ చేసిన రెడ్ జైంట్ పిక్చర్స్ అధినేత యంగ్ హీరో ఉదయనిధి స్టాలిన్ ని ఈ ప్రాజెక్ట్ లో భాగం చేయడంతో ఈ మూవీ బుధవారం అనూహ్యంగా పట్టాలెక్కింది.బుధవారం పూజా కార్యక్రమాలు జరిపి ఈ మూవీని తిరిగి ప్రారంభిస్తున్నట్టుగా ప్రకటించారు. బహుషా ఇన్నేళ్ల సినీ చరిత్రలో ఇలా మళ్లీ మొదలైన సినిమా 'ఇండియన్ 2' ఒక్కటేనేమో. ఇదిలా వుంటే బుధవారం పూజా కార్యక్రమాలు జరుపుకున్న ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ని మాత్రం వచ్చే నెల నుంచి ప్రారంభించబోతున్నారు. హీ ఈజ్ బ్యాక్ అంటూ బుధవారం చిత్ర బృందం కొత్త పోస్టర్ ని కూడా విడుదల చేసింది.అయితే వివిధ కారణాల వల్ల షూటింగ్ వాయిదా పడుతూ వచ్చిన ఈ మూవీ ఇప్పటికైనా ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తవుతుందా? అన్నది ఇప్పుడు ప్రతీ ఒక్కరి మదిని తొలుస్తున్న ప్రశ్న. ఉదయనిధి స్టాలిన్ ఈ మూవీ నిర్మాణంలో లైకాతో కలిసి భాగం అయిన నేపథ్యంలో ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ మూవీని పూర్తి చేస్తారనే సంకేతాలు వినిపిస్తున్నాయి. ఈ మూవీ పూర్తి చేసిన తరువాతే శంకర్ .. రామ్ చరణ్ సినిమా ని పూర్తి చేస్తాడట.

## షాట్లతో అలరించిన రోహిత్, కోహ్లి! మరీ ఇంత హైప్ అవసరం లేదు!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. పాకిస్తాన్‌తో మ్యాచ్‌కు ముందు భారత బౌలర్లతో ప్రాక్టీసు సెషన్‌లో పాల్గొన్నాడు హిట్‌మ్యాన్. యజువేంద్ర చహల్, రవీంద్ర జడేజా సహా ఇతర ఆటగాళ్ల బౌలింగ్‌లో తనదైన షాట్లతో అలరించాడు. సిక్సర్లు, ఫోర్లు బాదాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లి రంగంలోకి దిగాడు. భారీ షాట్లతో సొంత జట్టు బౌలర్లపై విరుచుకుపడ్డాడు. వీరిద్దరి ప్రాక్టీసుకు సంబంధించిన వీడియో అభిమానులను ఆకర్షిస్తోంది. కాగా ఆసియా కప్‌-2022లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో టీమిండియా దాయాది చేతిలో 10 వికెట్ల తేడాతో ఎదురైన పరాభవానికి బదులు తీర్చుకోవాలని రోహిత్ సేన పట్టుదలగా ఉంది. ఇదిలా ఉంటే, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి కొన్నాళ్లుగా నిలకడలేమి ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే.అయితే, పాకిస్తాన్ మీద, ఆసియా కప్ టోర్నీలో కూడా కోహ్లికి అద్భుత రికార్డు ఉంది. ఈ నేపథ్యంలో పాక్‌తో మ్యాచ్‌లో అతడు ఫామ్‌లోకి వస్తాడని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు.. రోహిత్ శర్మ టీమిండియా కెప్టెన్‌గా పూర్తి స్థాయిలో పగ్గాలు చేపట్టిన తర్వాత అతడి సారథ్యంలో భారత్ ఆడనున్న తొలి మేజర్ టోర్నీ ఇదే.దీంతో ఈ ఈవెంట్ హిట్‌మ్యాన్‌కు మరింత ప్రతిష్టాత్మకంగా మారింది. ఇదిలా ఉండగా.. రోహిత్ కిక్ స్కూటర్‌పై గ్రౌండ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా ఆగష్టు 28న భారత్‌- పాకిస్తాన్ మధ్య దుబాయ్ వేదికగా మ్యాచ్ జరుగనుంది. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్కరు ఈ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తారని తెలుసు. అలాంటప్పుడు ఒత్తిడి సహజమే. అందులో ఎలాంటి సందేహం లేదు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**